THE ANDHRA PATRIKA, MADRAS.

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్య చరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్ పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మద రాసు 1

ఆంధ్రపత్రిక

సకలార్థ సహకార సంఘములు
నిర్మాణము, నిర్వహణము ఎట్లు?
రచయిత: శ్రీ నరసింహదేవర సత్యనారాయణ
వెల రు/- రూపాయలు:
కలయుచోటు: ఆలమూరు కోఆపరేటివ్ రూరలు బ్యాంకు,
ఆలమూరు, తూర్పుగోదావరిజిల్లా.

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 124 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO. శనివారం 4-8-1951 వెల 1 అణా.

'ముందుమీ సేనలను తొలగిస్తే, తర్వాతమా సేనలను కదుపుతాం'

పంచవర్షప్రణాళికకు కార్మిక పారిశ్రామికవర్గాల ఆమోదం

బొంబాయిలో అభివృద్ధిసంఘచర్చలముగింపు

బొంబాయి, ఆగస్టు 2: ప్లానింగ్ కమిషన్ ప్రతిపాదించిన పంచవర్ష ప్రణాళికను కార్మిక, పారిశ్రామిక వర్గాలవారు స్థూలంగా ఆమోదిస్తున్నారు పరిశ్రమల అభివృద్ధి సంఘం నేడిక్కడ ముగించిన రెండు రోజుల సమావేశంలో ప్రణాళికా రచనలో కమిషన్ అనుసరించిన పైఖరి ఆమోదించబడ్డది. అయితే విదేశీ పెట్టుబడులను సంపాదించటానికి మాత్రం కమిషన్ తగిన చర్యలు తీసుకోలేదని విమర్శించబడినది

ప్రస్తుతం దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్య అన్నిటికీ మూలాధారం ఆర్థికరాహిత్యమని పారిశ్రామిక ప్రతినిధులు అన్నారు భారత రాజ్యాంగ సూత్రాలను, కమిషన్ నిశ్చయించుకున్న ఆశయాలను అమలు జరపటానికి వీలుగా ప్రణాళికను సవరించవలసిన కార్మిక ప్రతినిధులు అన్నారు

నేటి సమావేశంలో ముఖ్యంగా విదేశీసహాయ నిరాకరణకు ప్రణాళికలో ప్రతిపాదించబడిన సూచనలు చర్చింపబడినవి. దేశ ఆర్థికాభివృద్ధి బాధ్యత మనలాంటి ముఖ్యంగా విదేశీ ఆర్థిక సహాయమూ, ఆతీయవాత విదేశీ సాంకేతిక సహాయమూ అవసరమని చాలా మంది సభ్యులు ఉద్ఘాటించారు దేశీయ సంపదలు అందుకు పరిమితమయినవే నని ప్లానింగ్ కమిషన్ గురించి సప్పటికీ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించటానికి నికరమయిన సూచనలను నేటికీ కమిషన్ ప్రతిపాదించలేదని సభ్యులు అభిప్రాయపడ్డారు

దేశంలో పరిస్థితులు విదేశీ పెట్టుబడులకు అనుకూలంగా ఉండేట్లు చేయటానికి ఇంకా చర్యలు తీసుకోవలసి ఉన్నదనీ, విదేశీ సాంకేతిక సహాయాన్ని ఆకర్షించటానికి కూడా అనుకూల పరిస్థితులను సృష్టించాలనీ కొందరు అన్నారు. అయితే విదేశీ పెట్టుబడులకు అవకాశాలు ఇస్తూనే, దేశీయ పెట్టుబడులను ఉపేక్షించకూడదని వారు హెచ్చరించారు. అసలు ప్రస్తుత సమస్యలన్నిటికీ మూలాధారం విపరీతంగా పెరిగిపోతున్న జనాభాయేనని శీఘ్రమే జనాభా సమస్యను పరిష్కరించకపోతే, ప్రణాళికవల్ల కలిగే సత్ఫలితాలన్నిటికీ అటంకం కలుగుతుందనీ వారు పుష్కలంగా హెచ్చరించారు. ప్రణాళికలో చేయబడ్డ ద్రవ్యోల్బణ సూచనలను కూడా చర్చించబడ్డవి

వ్యవసాయం, ఆహారం, ముడిపదార్థాల విషయంలో కమిషన్ చూపించిన శాస్త్రీయ దృక్పథం ప్రశంసించబడ్డది.

ప్రణాళిక అమలుకు ధన సంపాదన

ప్రణాళికను అమలు జరపటానికి ప్రస్తుత పరిస్థితిలో తగిన ధనం లభిస్తుందా, ప్రభుత్వ రెవెన్యూలోనుంచి ఎంతవరకు ఖర్చు పెట్టగచ్చును, రెవెన్యూలోనుంచి పెట్టుబడి పెడితే వ్యక్తిగత పెట్టుబడులకు ఎంత అవకాశం మిగులుతుంది, మొదలైన సమస్యలు చర్చించబడినవి.

పెట్టుబడులమీద కంట్రోలు, పెట్టుబడులకు లైసెన్సు లివ్వటం, దిగుమతులపై కంట్రోలు ఉండాలని ప్లానింగ్ కమిషన్ చేసిన సూచనలుకూడ చర్చించబడ్డవి

కమిషన్ ఉపాధ్యక్షుడు గుల్జారీలాల్ నందా చర్చలకు జవాబిస్తూ, సాధించే పద్ధతుల విషయమై అభిప్రాయభేదాలున్నప్పటికీ, ఒకే ఆశయం ఉండటం చాల అవసరమని ఉద్బోధించారు కమిషన్ సభ్యుడు జి ఎల్. మెహతాగారు కూడా ఈ కింది అంశాలను వెల్లడించారు:

"పారిశ్రామికులు, కార్మికులు, ప్రభుత్వ ప్రతినిధులు కలిసి ఉండే అభివృద్ధి కమిటీ వ్యాపార ప్రణాళిక అమలు జరగాలంటే కొంత సంప్రోలు, కొన్ని నియమాల అవసరమని కమిషన్ అభిప్రాయం పడుతున్నది విదేశీ పెట్టుబడి మనకు సహాయంగా ఉండేది మన సొంత ఆర్థిక వ్యవస్థ పృథగ్గా ఉన్నంతవరకే. మన సంపదలు సక్రమంగా వినియోగపడుతున్నంతవరకే విదేశీ పెట్టుబడి మనకు సహాయకారిగా ఉంటుంది. చిన్న పరిశ్రమల అభివృద్ధికి విద్యుచ్ఛక్తి, రవాణా సౌకర్యాల అభివృద్ధిని కమిషన్ గుర్తించింది. ప్రభుత్వం కేవలం పరిశ్రమలనూ చేయటంలో లేని కొత్త పరిశ్రమలను ప్రారంభించాలనీ, ముందు ప్రారంభించిన వాటిని ముగించిన తరవాతనే కొత్త వాటిని ఎత్తుకోవాలనీ కమిషన్ నిర్దేశించింది"

అభివృద్ధి కమిటీ సభ్యులు కమిషన్ నిర్దేశకు ఇంకా పరిశీలిస్తూనే ఉన్నారు కనుక ఈ కాలాభరణకు మళ్లీ తర్వ జరపవచ్చునని తెలుస్తున్నది. పలువురు సంఘపు ఉపసంఘాలు వేరు సమావేశమై తమకు ఉదహరించబడిన సమస్యలను చర్చిస్తున్నవి.

అతివేగంగా పోయే జెట్ విమానం

బ్రిటన్‌కు ఉన్నదట

లండన్, ఆగస్టు 2: బ్రిటన్ కొత్తగా తయారుచేసిన డి-1067 రకం జెట్ ఫైటర్ విమానం ప్రపంచంలోని జెట్ ఫైటర్లన్నిటికన్నా శీఘ్రమయినదనీ, అమెరికన్, సోవియట్ జెట్ ఫైటర్లను మించినదనీ బ్రిటిష్ విమాన శాఖ మంత్రి ఆర్థర్ హాండర్సన్ నేడు కామన్స్ లో ప్రకటించారు. బ్రిటన్ తయారుచేసిన కాలును ఇంజన్ జెట్ కాంబర్ 'కాలియంట్' కూడా ప్రపంచంలోనే అత్యుత్తమమయిన బాంబర్ విమానమేనని చెప్పవచ్చునని కూడా ఆయన అన్నారు.

9½ కోట్లు ఖరీదుచేసే బాంబర్

వాషింగ్టన్, ఆగస్టు 2: అమెరికన్ విమాన దళానికి చెందిని కరీదైన బాంబర్ బి-52 ఒక్కొక్కటి 2 కోట్ల డాలర్లు (9½ కోట్ల రూపాయల పైచిల్లర) ఖరీదుపడుతుందని నిన్న ప్రజా ప్రతినిధి సభ సైనిక వ్యయాల కమిటీలో ప్రకటించబడినది 8 ఇంజన్లు కల ఈ బాంబర్ 16 వేల మీటర్ల ఎత్తు (50 వేల అడుగులు) ఎగుచి బాంబులు వేస్తుందట.

కరాచీ, ఆగస్టు 2. ఆదివారంనాడు కరాచీలోకూడా ఒక అరగంటసేపు బ్లాక్‌అవుట్ పెట్టబడుతుంది

ఒక్క కరాచీలోతప్ప పాకిస్తాన్‌లోని తక్కిన అన్ని పట్టణాలలోను ఇదివరకే బ్లాక్‌అవుట్ ప్రయోగాలు జరిగాయి

నెహ్రూ ఆహ్వానాన్ని తిరస్కరిస్తూ లియాకతాలీ జవాబు

కాశ్మీర్ భారతభూభాగం కాదని పాకిస్తాన్ ప్రధాని వాదన

కరాచీ, ఆగస్టు 2: కాశ్మీర్ సమస్యపై సంప్రతింపులు జరపడానికి ఢిల్లీ రావలసిందనికోరుతూ ప్రధానమంత్రి నెహ్రూ పంపిన ఆహ్వానాన్ని పాకిస్తాన్ ప్రధాని లియాకతాలీఖాన్ ఈవేళ తిరస్కరించారు. శాంతిసాధనకోసం అవసరమైతే మిగందలాలకైనా వెళ్లి చాలడానికి నేను సిద్ధంగా వున్నాను కాని పాకిస్తాన్ సరిహద్దులవద్దనుంచి భారతీయ సైన్యాలను ఉపసంహరించడానికి మీరుతిరస్కరించినతర్వాత, ఉభయ దేశాల వాతావరణం భయాందోళనమై, విషపూరితం అవడానికి ఏది మూలకారణమో దానిని మీరు తొలగించడానికి ఒప్పుకోకపోయిన తర్వాత, నేను యిక వచ్చి మాత్రం ప్రయోజనం ఏమిటి?" అని లియాకతాలీ ప్రశ్నించాడు

ఈ సమాధానంలో ఈ విధంగా వున్నది: "నన్ను మీరు ఆహ్వానించడంలో గట్టుకు అర్థం ఏముంది? అదీగాక పాకిస్తాన్ శాంతిభద్రతలకు మూలకారణమైన కాశ్మీర్ సమస్యను మీరు ఏదో ఒక ప్రమాదం ఆపాదిస్తూ ఉండడం, దానిని నిజాలు చేయడంకోసం అని నేనేమో ఢిల్లీకి ప్రయాణమై వస్తూవుండడం ఇది మనకు పరిపాటి అయిపోయింది; ఈ విధమైన తంతు ఎంతో కొనసాగనివ్వడం అన్నది నాకుసూతా సాధ్యం కాదు." అని లియాకతాలీఖాన్ తన ప్రత్యుత్తరంలో వ్రాశాడు.

ఉభయదేశాల మధ్య శాంతి సామరస్యాలను పునరుద్ధరించడానికి తాను సూచించిన పంచసూత్ర ప్రణాళికను ఆమోదించవలసిందని కోరుతూ, పండిట్ నెహ్రూను కరాచీకి రావలసిందని లియాకతాలీఖాన్ తిరిగి ఆహ్వానించాడు.

భారతీయ సైన్యాల ఉపసంహరణ ప్రస్తావన తెచ్చి లియాకతాలీఖాన్ ఇలా వ్రాశాడు సరిహద్దులవద్దనుంచి ఒక్క భారతీయసైన్యాలను మాత్రమే ఉపసంహరించాలని నేను అన్నట్టుగా మీరు ఎల్లా వూహించుకున్నారో నాకు అర్థంకావడం లేదు పైగా నా ఆహ్వానానికి దీనిని ఒక సరళమైన విధిచారవడం కూడా ఆశ్చర్యంగానే వుంది, నిజానికి నేను అల్లాంటిదేమీ అనలేదు

నేను చెప్పిందల్లా ఏమిటంటే, ముందు సైన్యాలను కదిలించండి మీరతకాబట్టి వాటిని సరిహద్దులనుంచి మామూలు స్థావరాలకు ముందుగా మీరు ఉపసంహరించాలి; అప్పుడు మేముకూడా సైన్యాలను ఉపసంహరిస్తాము. అని. ప్రత్యర్థి సైన్యాలు ఎదురు బొదురుగా మోహరించి వున్నప్పుడు ఇరువైపులమధ్య ఏ చిన్న సంఘర్షణ జరిగినా అది మహాయుద్ధంగా ప్రజ్వలించే సాధ్యతకాశం వుంది. అట్టి ప్రమాదాన్ని నివారించడంకోసం నేను చేసిన ఈ సూచనపట్ల మరకు అని నేను పెట్టడం న్యాయంకాదు.

శాంతియుతమైన వాతావరణాన్ని సృష్టించడం ఎలాగు అన్నదే మనం ఆలోచించవలసిన అసలు విషయం ఒక మూల ఒకరిమీద ఒకరు తుపాకులు కాలు చేసుకుంటూనే మరో మూల సమస్యా పరిష్కారానికి సంప్రతింపులు జరపాలనడం ఆచరణ సాధ్యమైన విషయంగా నేను భావించను" పాకిస్తాన్‌లో జరుగుతున్న పౌర రక్షణ కలాపాల ప్రస్తావన తెచ్చి లియాకతాలీఖాన్ ఇలా వ్రాశాడు - "యుద్ధాలు జరిగేది తుపాకులతోను, టాంకులతోనేగాని పౌర రక్షణ కలాపాల ద్వారాకాదు" శాంతి కాలంలో తమ సైన్యాలు మామూలుగా లాహోర్, సియాల్కోట్, జీలమ్, రావల్పిండి మహర్లలో విడుస్తాయనీ, ఇక్కడ తమ వందు విడియుట ఇండియా భద్రతకు ప్రమాదం అనేమాట కాదు అంగీకరించ వలసనీ ఆయన అన్నాడు.

తర్వాత, కాశ్మీర్ సంస్థానం ఇండియాలో అంతర్భాగమేనన్న పండిట్ నెహ్రూ వాదాన్ని తిరస్కరిస్తూ, పాకిస్తాన్ ప్రధాని ఇలా ప్రతివాదం చేశాడు. "మీకు ఈ వాదానికి ఆధారం అల్లా ఒక్కటే కనపడుతుంది. అదేమిటంటే, సంస్థానప్రజల ఏకగ్రీవమైన అభిప్రాయానికి విరుద్ధంగా నిరంకుశుడైన సంస్థానాధిపతి, హిందూ మహారాజు మీకు సంస్థానాన్ని అన్యాక్రాంతంచేస్తూ వ్రాసిన్న అధికార ప్రదానపత్రం.

ఈ అధికార ప్రదానపత్రం ఏమంత రాష్ట్రీయ న్యాయసూత్రం దృష్ట్యాగాని సమర్థనీయంకాదు. కాశ్మీర్ సు విమోచించడానికై ప్రజాసామాన్యం ఉద్యమం లేవదీయగా తన దుర్గ సైన్యాలతో దానిని అణచివేయడానికి ప్రయత్నించి, ఆ ప్రయత్నంకూడా విఫలం కాగా ఇండియాతో కుట్రపన్ని సంస్థానాధిపతి ఈ అధికార ప్రదానపత్రాన్ని వ్రాసియిచ్చాడు

కాశ్మీర్ ప్రజల స్వాతంత్ర్యాన్ని ఇండియాకుఅమ్మివేసేందుకు, ఈనియంతమ అధికారం ఎక్కణ్ణుంచి వచ్చిందో, ఇలాంటి హక్కు ఆయనకు ఎవరిచ్చారో నేను తెలుసుకోగోరుతున్నాను

ఇట్టి ఈ నియంత పంతికం ఆసరాగా కాశ్మీర్‌ను మీరు బలాత్కారంగా ఆక్రమించుకోవడం కాశ్మీర్ ప్రజలమీద, పాకిస్తాన్‌మీద దురాక్రమణ జరపడంగా నేను పరిగణిస్తున్నాను. అలా నేను పరిగణిస్తున్నట్లు మేము మొదటనే ప్రకటించివున్నాము అయినప్పటికీ కాశ్మీర్ కమిషన్ 1948 ఆగస్టులోను 1949 జనవరిలోను చేసిన తీర్మానాలు ప్రాతిపదికగా ఇండియాతో సమాధానానికి రావడానికి మేము సిద్ధపడ్డాము. ఈ ఒడంబడిక, కాశ్మీర్‌లోకి కొండజాతి ప్రజలూ, పాకిస్తాన్ సైన్యాలూ ప్రవేశించిన తర్వాత జరిగిందే అన్న విషయం మీకు జ్ఞాపకం వుండవచ్చు

(4-వ పేజీ చూడుడు)

టెహరాన్‌కు బ్రిటిష్ ప్రతినిధి వర్గప్రయాణం

ఒకరోజు వాయిదా

లండన్ ఆగస్టు 2. ఇంకా కొన్ని సమస్యలు చర్చలకు పూర్తికాని కారణంగా బ్రిటన్ పర్షియాకు తన ప్రతినిధివర్గాన్ని పంపడంలో ఒక రోజు ఆలస్యం చేయడానికి నిశ్చయించుకుంది

ఈవిషయాన్ని నేడు బ్రిటిష్ విదేశాంగశాఖ ఉద్యోగి ఒకరు ప్రకటించారు ఎవిరెల్ హారిమన్ పర్షియా నుంచి బ్రిటన్ అడిగిన ప్రశ్నలకు ప్రత్యుత్తరం పంపించినట్లు, అది నిన్నటికే విదేశాంగశాఖవారికి అందినట్లు గూడా ఆయన చెప్పడం జరిగింది.

ఇకపోతే రిచర్డ్‌స్టోక్స్ నాయకత్వాన ఈప్రతినిధివర్గం రేపు టెహరాన్‌కు బయలు దేరుతుందని అనుకుంటున్నారు. అంటే రేపోస్టు కరాచీ టెహరాన్‌లో దిగుతారా? లేక అబాదాన్‌లో దిగుతారా? అన్న విషయం ఇంకా తేలలేదు. అదీకాక ఈప్రయాణం హారిమన్ పంపిన జవాబు మీద ఆధారపడివుందని గూడా లండన్‌లో పుకార్లు బయలు దేరాయి.

పర్షియన్ మంత్రి రాజీనామా

పర్షియన్ అంతరంగిక శాఖామంత్రి జనరల్ ఆలీ నేడు తమ పదవికి రాజీనామా ఇచ్చారు. ఆయన స్థానానికి అమీర్ అలీని నియమించారు. అమీర్ అలీ ప్రస్తుతం పాండిచ్చేరి గవర్నర్‌గా పని చేస్తున్నారు.

'ఇండియాపాకిస్తాన్ లుతమ సేనలను ఉపసంహరించుకోవాలి'

అమెరికా సందేశం: నెహ్రూతో వెండర్సన్ గోష్ఠి

న్యూఢిల్లీ, ఆగస్టు 2: ఇండియా పాకిస్తాన్ల మధ్య సైన్యాలు పూర్తిగా వెనుకకు అమెరికా ప్రభుత్వం కాలాంతరాన్ని ఒత్తిడిచ్చినట్లు, సరిహద్దు ప్రాంతాలనుండి తమ తమ సేనలను ఉపసంహరించుకోవలసిందని ఇటు అమెరికా ఉభయ దేశాలకు హెచ్చరిక చేసినట్లున్నూ తెలుస్తున్నది. ఇండియాలోని అమెరికన్ రాయబారి లాయ్ హెండర్సన్ కొలది రోజుల క్రిందట ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూను కలుసుకొని ఈవిషయం ప్రస్తావించాడట. తానిమీద పండిట్ నెహ్రూ భారత ప్రభుత్వ వైఖరిని హెండర్సన్‌కు వివరించారు.

బ్రిటన్ సూచనేమి చేయలేదు

న్యూఢిల్లీ, ఆగస్టు 3: ఇండియాను, పాకిస్తాన్‌ను తూడుమన సైన్యాలను సర్దుబాటు చెయ్యడానికి బ్రిటిష్ ప్రభుత్వం ఇంతవరకూ నిర్దిష్టమైన ప్రతిపాదనలంటూ ఏవీ చెయ్యలేదని తెలుస్తున్నది. పాకిస్తాన్ ప్రభుత్వంగాని భారత ప్రభుత్వంగాని తాము ఈ విషయాన్ని సరించి బ్రిటిష్ ప్రభుత్వంతో ప్రస్తావించనూ లేదు. అయితే పాకిస్తాన్‌లో జరుగుతున్న జిహాద్ ప్రచారమూ, దానికి ప్రతిక్రియగా భారత ప్రభుత్వం అవలంబించిన చర్యలూ విషమ పరిస్థితులకు దారితీయవచ్చునని పాకిస్తాన్ ప్రభుత్వానికి అక్కడి బ్రిటిష్ హైకమిషనరు హెచ్చరిక చేసినట్లున్నూ, ఈ సైన్యాలను తొలగించి యిరుపైపా మామూలు పరిస్థితులు నెలకొనేటట్లు చూడాలని గూడా ఆయన కోరిక్కి చెప్పినట్లున్నూ తెలుస్తున్నది. బహ్యరాజ్యసైనిక పరిశీలకులు యుద్ధవిరమణ పరిహద్దు పొడవునా మరింత జాగ్రత్తగా ఇరవైనాలుగు గంటలూ పర్యవేక్షణ జరపాలని బ్రిటిషువారికి చేసిన సూచనతో బ్రిటిషు ప్రభుత్వం విభేదిస్తున్నది ఉభయపక్షాలు సరిహద్దుల వద్దనుంచి తమ తమ సైన్యాలను ఉపసంహరించాలంటూ అమెరికా చేసిన సూచనకంటే బ్రిటిషు ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వైఖరిలో కొంత వెట్టుబడియం కాన్పిస్తున్నది ఎందుచేతనంటే, పాకిస్తాన్ జిహాద్ ప్రచారాన్ని ప్రారంభించి నందువల్ల భారతప్రభుత్వం సరిహద్దు వద్ద సైన్యాలను నిలపవలసి వచ్చింది. అదీగాక పాకిస్తాన్ సైనిక స్థావరాలన్నీ శాంతికాలంలో సైన్యాలను విడియించే సమయాలు కూడా భారత దేశం సరిహద్దులకు చేరవాటం దూరములో వున్నాయి. ప్రయత్నం అంటూ ఏమీ లేకుండానే, పాకిస్తాన్ సైన్యాలు ఉన్న పక్షంగా భారతదేశం మీద విరుచుకు పడవచ్చు. కనక సైన్యాలను పూర్వ స్థానాలకు ఉపసంహరించ మనడంలో తప్పులు లేదు. ముందు ముఖ్యంగా పాకిస్తాన్‌లో జరుగుతున్న జిహాద్ ప్రచారాన్ని అరికట్టించాలి. ఇది అయినతర్వాతనే సైనికోపసంహరణ అన్న విషయాన్ని గురించి ఆలోచించవలసి వుంటుంది. ఈ దృష్ట్యాచూస్తే, జిహాద్ ప్రచారాన్ని అరికట్ట వలసిందిగా పాకిస్తాన్ ప్రభుత్వానికి బ్రిటిష్ హైకమిషనరు చేసిన హెచ్చరిక యొక్క ఔచిత్యం కనిపిస్తుంది

కొరియాలో సమితి బలాల ముందంజ

అక్షరేఖకు ఉత్తరంగా 30 మైళ్లలోకి చేరిక

టోకియో, ఆగస్టు 3. ఇవ్వాళ సమితి పదాతిదళం కొరియా మధ్య రంగం తూర్పు పార్శ్వంలో మూడు మైళ్లు ముందుకు చొచ్చుకు పోయి, 88 వ అక్షాంశానికి ఉత్తరంగా 30 మైళ్ల దూరంలోవున్న ఒక ప్రదేశాన్ని చేరుకున్నది.

ఈ బలం మూడువేల గజాల దూరం పోయిందో లేదో, కమ్యూనిస్టుల ప్రతిఘటన ప్రారంభమైంది కాని దీనికి అచ్చాదనంగా కన్పిస్తున్న విమానాలు ఈ ప్రతిఘటనను మూసివేశాయి

కేసాంగ్ చర్చలలో ప్రతిష్టంభన

టోకియో, ఆగస్టు 3: ఇవ్వాళ్ల కేసాంగులో జరిగిన సమాలోచనలు పూర్వంకన్నా ఒక్క రవ్వయినా ముందుకు జరగలేదని సమితి తాలూకు ప్రకటనలో వెల్లడిచేయబడింది.

ప్రస్తుతం 38వ అక్షాంశానికి పైగా వున్న తన శ్రేణిని సమితి కదులంలో తోడడం లేదని సమితి ప్రధాన ప్రతినిధి అడ్మిరల్ జాయ్ స్పష్టంచేశారు.

బర్మాలో స్పెయిన్ ప్రతినిధి

రంగూను, ఆగస్టు 3: బర్మాలో తమ గౌరవప్రదమైన కౌన్సిల్‌గా స్పెయిను జాతుడు శ్రీ. వి. పేఖరన్ అనే ఒక భారతీయుణ్ణి నియమించింది.

యు.పి.టిబెట్ సరిహద్దున కమ్యూనిస్టు చైనా సేన

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ రక్షణ చర్యలు

లక్నో, ఆగస్టు 2: ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆల్మోరా జిల్లాలోవున్న 250 మైళ్ల టిబెట్టు సరిహద్దు ప్రాంతం, పెంబడే రక్షణ చర్యలను తీసుకుంటున్నది.

ఈ జిల్లా సరిహద్దుల్లో ఉన్న టాక్లాకోట్ (పశ్చిమ టిబెట్) వాణిజ్య కేంద్రందగ్గర చైనా సేనలు కనిపించినట్లు లోగడవచ్చిన వార్తలను ధృవపరుస్తూ పర్తమానం రాష్ట్ర ప్రభుత్వానికి అందినది.

ప్రభుత్వానికి అందిన సమాచారాన్నిపట్టి చైనాసేనలు సరిహద్దులదగ్గర కేంద్రీకరించ బడలేదనీ, చిన్న చిన్న గుంపులుగా చాలా విశాలప్రాంతంలో వ్యాపించి కనిపించినదనీ తెలుస్తున్నది. ఆ ప్రాంతంలో యు. పి. ప్రభుత్వం 8 గస్తీస్థావరాలను నెలకొల్పింది రెండింటికి వైర్లెస్ పరికరాలు ఉన్నవి మిగిలిన వాటికికూడా వెంటనే ఇవ్వబడతవి.

అయితే ఈ చర్యలకు రాజకీయ ప్రాధాన్యత ఏమీలేదనీ, వాణిజ్య కాలంలో సరిహద్దులు దాటివచ్చే టిబెట్టు బందిపోటు దొంగలను అరికట్టటానికే ఈ చర్యలు తీసుకోబడినవనీ తెలుస్తున్నది. గర్బియాంగ్, కటి, బిఘార్ ఘూ, మిలం, ధార్ ఘూలా, జేల్ జేబీ, ఝులాఘాట్ అనేచోట్ల పోలీసు స్థావరాలు నెలకొల్పబడినవి వందమంది ఘూర్ఖాయా ప్రజలకు తుపాకీశిక్షణ ఇవ్వబడ్డది.

రష్యన్ నౌకపై పర్షియన్ కాల్పులు

టెహరాన్, ఆగస్టు 2: కాస్పియన్ సముద్రతీరంలో తమ జలాలను అతిక్రమించి వచ్చిందన్న కారణంగా ఒక రష్యన్ యుద్ధనౌకమీద పర్షియన్‌లు కాల్పులు సాగించారు. అయితే అధికారులు ఇంకా ఈ వార్తను ధృవపరచలేదు.

చైనభూభాగంపైచాంగ్ కైషేక్ సేనలముట్టడి

యునాన్‌లో కమ్యూనిస్టుల ప్రతిఘటన

సైగాను, ఆగస్టు 2. బర్మాకు ఉత్తరంగా చైనాలోఉన్న యూనాను పరగణాల్లో చైనా కమ్యూనిస్టు సేనలు వేగంగా ముందంజ వేసి 15 వేల జాతీయ చైనా సేనలను ఎదుర్కొనుచున్నవి.

ఈ జాతీయ ప్రభుత్వపక్ష సేనలో ఆశాళగోడుగుల దళములు కూడాకలవు. 3 వేలమంది గొరిల్లా సైనికులుకలరు ఈ సేనను ఎదిరించుటకు వచ్చిన కమ్యూనిస్టుసేన చిన్నది కాని మరికొంత కమ్యూనిస్టుసేన తమకు సహాయంగా రాగలదని ఎదురుచూస్తోంది. ఇదంతా చైనా జాతీయసేనలకు జవరలు లీ సాయకత్వం వహించినట్లుగా తెలుస్తోంది

పోలిష్ నావికుల తిరుగుబాటు

ఫ్లాక్‌హోం, ఆగస్టు 2. పోలండ్ పైకాస్వీపర్ నౌక హెచ్. జి 11లో నావికులు అధికారులమీద తిరగబడి, నౌకను నేడు యిస్తాడ్ రేవుకు తీసుకువచ్చారు. వారు అధికారులను గదుల్లో పెట్టి తాళం వేశారు.

అందులో 16 మంది నావికులు స్వీడనులో ఆశ్రయం కోరారు.

బీహారులో పాకిస్తానీ గూఢచారుల సంస్థ

రాంచీ, ఆగస్టు 2: మంగళవారం ప్రొద్దున పరిపారన్ సి ఐ డి పోలీసులు మోతిహారీలో 10 మంది ముస్లింల ఇళ్లమీద దాడిచేసి అనేక రహస్యపత్రాలు పట్టుకొన్నారనీ, బీహార్‌లోని పాకిస్తానీ గూఢచారుల రహస్యవ్యవస్థ ఆచూకీ అంతా ఈ పత్రాలవల్ల తెలియవచ్చునని, విషయజ్ఞులు వెల్లడించారు

మోతిహార్ వద్ద ఈ మధ్య జరిగిన రైలుప్రమాదం ఏదో విధ్వంసక చర్య యొక్క ఫలితమేనని అనుమానించబడింది ఈ సంగతి పాఠకులకు ఈ సందర్భంలో జ్ఞాపకంచేయడం అవసరం బీహారులో విదేశీ గూఢచారులు వున్నారుట వాస్తవమేనని, ఈ గూఢచారులను పట్టుకోడానికి తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, డిప్యుటీ డివిజన్ కమిషనర్ వెల్లడించాడు.

జపాను శాంతి సంధిమీద సింహళ అనుకూల్యం

కొలంబో, ఆగస్టు 2. జపాను శాంతి సంధిమీద సాన్‌ఫ్రాన్సిస్కో సమావేశంలో సీలోను సంతకం చేస్తుందని ప్రధాని సేనానాయకే నేడు పార్లమెంటులో ప్రకటించాడు.

బ్రిటిష్ సైనికులు

పార్లమెంటులో శబ్దగ్రహణ యంత్రాల ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 2: పార్లమెంటు సభ్యులకు ఒకరి ప్రసంగాలు ఒకరికి బాగా వినిపించే నిమిత్తం పార్లమెంటు భవనంలోని శబ్దప్రసార సౌకర్యాలు లక్షరూపాయల ఖర్చుతో అభివృద్ధి చేయబడ్డవి ఇకనుంచీ సభ్యులు మైక్రోఫోన్ వరకు లేవనక్కర లేదనీ, బిగ్గరగా మాట్లాడ వలసరం లేదనీ తెలుస్తున్నది

వాషింగ్టన్, ఆగస్టు 2 రష్యాకూ, దాని మిత్ర దేశాలకూ యుద్ధ సామగ్రి సప్లయి చేసే దేశాలకు అమెరికా సహాయాన్ని నిషేధిస్తూ ప్రజా ప్రతినిధుల సభ పేడోక్ బిల్లును ఆమోదించింది.

ప్రభుత్వ పరిశ్రమల యాజమాన్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 3: "ప్రస్తుతం ప్రభుత్వపరాలుగా వున్న పరిశ్రమల్లో లోటుపాట్లను సర్దుబాటు చేయడం అంత అసాధ్యమైనపని ఏమీకాదు," అని శ్రీ గోర్వాలా కాను ప్లానింగు కమిషన్‌కు ప్రభుత్వ పరిశ్రమలనుగూర్చి సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు.

ఈ లోటుపాట్లను తొలగించడానికి గాను ప్రభుత్వం ఈ పారిశ్రామిక వ్యవస్థల యాజమాన్య విషయంలో స్వంత పరిశ్రమల్లో ప్రవర్తిల్లుతున్న మంచి పద్ధతుల పన్నింటిని అవలంబించడం అవసరమని, తత్ఫలితంగా యాజమాన్యం పార్శ్వమెంటుకు, మంత్రివర్గానికి బాధ్యతవహించి పనిచేసేటట్లు చూడటం ముఖ్యమని శ్రీ గోర్వాలా తమ ఈ నివేదికలో సూచించారు

ఇక ఈ పరిశ్రమ నిర్విఘ్నంగా పనిచేయడానికి కొంత స్వయం యాజమాన్యం వాటికి అవసరమైనా, ఆ స్వయం యాజమాన్యాన్ని ప్రభుత్వపు కంట్రోలు, పార్లమెంటు అజ్ఞాయిషీ అనే హద్దులకు బరిగింపచేయడం అవసరమని గూడా ఆయన సూచించారు

ప్లానింగు కమిషన్ వారు ఈ నివేదికకు భూమికను వ్రాస్తూ, రాను రాను ఆర్థిక, పారిశ్రామికరంగాల్లో ప్రభుత్వం బాధ్యతలు ఎక్కువ అవుతున్నాయని, ఆ బాధ్యతలను నిర్వహించడానికి ఎట్టి ఏర్పాట్లు చేస్తే బాగుంటుందో సూచించ వలసిందిగా తాను శ్రీ గోర్వాలాను కోరియున్నామని, ఆ కోరిక యొక్క ఫలితమే ఈ నివేదికయని, అందులో పేర్కొన్నారు.

శ్రీ గోర్వాలా ఈ నివేదికలో చేసిన సూచనలను ప్రస్తుతం ప్రభుత్వం [illegible] పరిశ్రమలను నడిపించడానికి గాను దేశం అంతటా ఒకే విధాన నిర్ణాయక సంఘం పని చేసేటట్లు చూడవలసి వున్నదని శ్రీ గోర్వాలా స్పష్టం చేశారు స్వయం యాజమాన్య వ్యవస్థల విషయంలో ప్రభుత్వం ఆ పరిశ్రమ లక్ష్యాన్ని బట్టి తగినవారిని వాటిల్లోకి తీసుకోవలసి వుంటుందని, అట్టివారిని తీసుకోనందుకు ప్రత్యేకమైన రిక్రూటుమెంటు పద్ధతులను అనుసరించవలసి వున్నదని సూచించారు దేశం పారిశ్రామికంగా అభివృద్ధి పొందేటట్లు చూచేవిషయంలో అందులోనూ ముఖ్యంగా కీలక పరిశ్రమలను నెలకొల్పే విషయంలో బాధ్యత అంతా రానురాను ప్రభుత్వం భుజస్కంధాలమీద పడబోతున్నది అందువల్ల ప్రభుత్వపరంగా నడుస్తున్న పరిశ్రమలు సమర్థతతో నిర్వహించబడాలన్నది గూడా ప్రాముఖ్యంలోకి వస్తున్నది అని ఆయన అన్నారు.

స్వంత పరిశ్రమలు నడిచినంత సామర్థ్యంతో ప్రభుత్వ పరంగా వున్న పరిశ్రమలు యెప్పుడూ నడవవు అన్న విమర్శను శ్రీ గోర్వాలా యీ నివేదికలో పూర్తిగా ఖండించారు. స్వంత పరిశ్రమలూ అన్ని కష్టాలకు తట్టుకొని నిలబడగల్గినవి ఎన్నో లేవని, వాటియొక్క సామర్థ్యాన్ని గూర్చి విమర్శించబడుతున్న మాటల్లో అతిశయోక్తులు

(4 వ పేజీ చూడుడు)

బి. ఐ. ఎస్. ఎన్. కంపెనీ, లిమిటెడ్.



ఎస్ ఎస్. "రజూలా" పెనాంగ్-సింగపూర్‌కు
మద్రాసు నుండి బయలుదేరు తేది 1951 ఆగస్టు 21
నాగపట్నం నుండి బయలుదేరు తేది 1951 ఆగస్టు 22
మొదటి తరగతి, బర్తులు తేని వసతి లభించును.
పెనా

గంటల పంచాంగం

ఖర సం॥ శ్రావణ శు॥ ప్రథమ
1951 సం॥ ఆగస్టు 4 శనివారం
శు॥ ప్రథమ ఉ 5-47 ఆ॥ రే ఉ 6-27
వర్జ్యం సా 7-38 ల 9-7 వ
శు॥ ద్వితీయ ఆగస్టు 5 ఆదివారం
ఆ॥ ద్వితీయ ఉ 7-4 సుధ వ 8-21
వర్జ్యం సా 4-51 ల 6-38 వ.

ఆంధ్రపత్రిక

ఒడలు చేయని మీనపరిశ్రమకు పరమప్రియమగు తన మనవంబున గలిగి ఆ కొరంతను నివేదించుటకై కళాయుగము కరమతర్పణకమగు కెండ్ (మహోపాసకము)

ఖర సం॥ శ్రావణ శు॥ ప్రథమ
శనివారం

కేసాంగ్ ప్రతిష్టంభన

కొరియా యుద్ధవిరమణపై సోవియట్ ప్రతినిధి జాకబ్ మాలిక్ చేసిన ప్రతిపాదనలు ఆధారంగా కేసాంగ్‌లో సమితి ప్రతినిధులకూ, ఉత్తరకొరియా, కమ్యూనిస్టు చైనా ప్రతినిధులకూ సంప్రతింపులు ప్రారంభమైనవి. యుద్ధాన్ని విరమించడానికి సమితి ప్రతినిధులు ఎంత ఆత్రంగా ఉన్నారో, కమ్యూనిస్టు ప్రతినిధులూ అంత ఆత్రంగానే ఉన్నట్లు కనిపిస్తుంది. చైనా సర్వసేనాని జనరల్ కూటే కొరియా సమస్య శాంతియుతంగానే పరిష్కారం కావాలని తమప్రభుత్వం మొదట్నుంచీ ఆశిస్తున్నదని నాలుగు రోజుల క్రితం ప్రకటించారు. దక్షిణ ప్రాంతంపై ముందుగా ఉత్తరకొరియా దురాక్రమణ జరపడం, యుద్ధం ముగింపు దశకు వస్తున్న సమయంలో కమ్యూనిస్టుచైనా సేనలు రణరంగ ప్రవేశం చేయడం బట్టి జనరల్ కూటే ప్రకటనకు విశేషప్రాముఖ్యం ఇవ్వలేము. అయినా కొరియా యుద్ధాన్ని వీలైనంత శీఘ్రంగా ముగించివేయాలని సోవియట్ రష్యా కోరుతున్నదనడానికి ఆధారాలు లేకపోలేదు.

ఇటీవల, కారణాలు ఏమైనప్పటికీ, రష్యా ధోరణిలో కొంతమార్పు వచ్చింది. సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా బ్రిటిష్ విదేశాంగ శాఖా కార్యదర్శి హెర్బర్ట్ మారిసన్ ప్రకటనను పూర్తిగా ప్రకటించడం అసాధారణ విషయమే. మారిసన్ ప్రకటన, అందుకు కమ్యూనిస్టు సమాధానంతో ప్రావ్దా, పశ్చిమ రాజ్యాలపై చేసిన ఆరోపణలన్నీ సహేతుకములనే అభిప్రాయం రష్యా ప్రజలకు కలిగి, ప్రావ్దా పశ్చిమ విభేదాలను తొలగించడానికి జరిగే ప్రయత్నాలన్నీ ప్రారంభం కాకముందే విఫలం కాగలవు.

ఆసియా రాజ్యాలలో భూ సంస్కరణలు

ట్రూమన్ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 2. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాఖండాలలో భూ సంస్కరణల సమస్యను గూర్చి సర్వసన్నద్ధతకై సమితి ఆర్థికసమాజిక సంఘంలో అమెరికా తీసుకు రాగల దని ట్రూమన్ నేడు ప్రకటించారు.

ప్రపంచ ఆర్థికాభివృద్ధిని దృష్టిలో వుంచుకుని అమెరికా యీ విషయం పట్ల ఎక్కువ శ్రద్ధవహించ గలదని ఇచ్చట ప్రకటితములైన వార్తలవల్ల తెలుస్తున్నది.

ప్రతిష్టంభనకు ఏర్పడి ఉండినప్పటికీ, ఉభయులకూ యుద్ధ విరమణ విషయంలో ఒడంబడికకు కుదరవచ్చుననే తోస్తున్నది. ప్రావ్దా-మారిసన్ సంవాదం కూడా అలాంటి ఆశకు కొంత ఆధారమవుతున్నది. వాస్తవానికి కమ్యూనిస్టు ప్రతినిధులు తటస్థ ప్రాంతం విషయంలో క్రొత్తప్రతిపాదనలు ఏమీ చేయలేదు. 38 వ అక్షాంశరేఖ హద్దుగా యుద్ధవిరమణకు అవకాశం ఉందని మాలిక్ సూచన చేసినప్పుడు, తటస్థ ప్రాంతం అన్నది ఆ హద్దుకు ఇరువైపులా ఉంటుందనే సమితి ప్రతినిధులు గ్రహించియుండ వలసింది అంతేగాదు; అమెరికా విదేశాంగశాఖా కార్యదర్శికూడా యుద్ధారంభానికి పూర్వం ఉన్న స్థితిని పునరుద్ధరించే పక్షంలో రాజీకి అవకాశం ఉందని ప్రకటించిఉన్నారు. కేసాంగ్ సమావేశంలో కమ్యూనిస్టులు చేసిన ప్రతిపాదనల ఫలితం ఇందుకు భిన్నంగా ఉండబోదు.

కొరియానుండి విదేశీ సేనల ఉపసంహారం విషయంలో కమ్యూనిస్టు ప్రతినిధులు, సమితి ప్రతినిధులు ఆక్షేపణలను అంగీకరించి ఆ అంశాన్ని యుద్ధ విరమణ చర్చల నుండి తొలగించడానికి సమ్మతించారు. అలాగే ఇచ్చుడు సమితి ప్రతినిధులూ 38 వ అక్షాంశరేఖ సరిహద్దుగా యుద్ధాన్ని విరమించి ఆ సరిహద్దుకు ఇరువైపులా కొంత ప్రాంతాన్ని చేర్చి తటస్థప్రాంతంగా ఏర్పాటు చేయడానికి అంగీకరించిన కొరియా సమస్య శీఘ్ర పరిష్కారానికి సహాయపడిన వారవుతారు. ఈవిధంగా తటస్థ ప్రాంతాన్ని ఏర్పాటు చేస్తే కమ్యూనిస్టులు అందుకు భిన్నంగా తమ సేనలను అక్షాంశరేఖకు సమీపంగానే తిరిగి సమీకరించి అకస్మిక దాడి జరపవచ్చునని సమితి ప్రతినిధుల అనుమానం అయి ఉండవచ్చు. ఈప్రమాద నివారణకు అమెరికా రక్షణ శాఖా కార్యదర్శి జార్జిమార్షల్ గత వారం చేసిన సూచనను ఉభయులూ అంగీకరించ వచ్చు. యుద్ధ విరమణజరిగినప్పట్నుంచీ కొరియాసమస్య పూర్తిగా పరిష్కారం అయ్యేవరకూ రెండు ప్రాంతాల్లోనూ సైనిక సన్నాహాలు తిరిగజరక్కుండా మానేందుకు ఒక ప్రత్యేక కమిషన్‌ను నియమించవచ్చు. ప్రస్తుతం తటస్థప్రాంత విషయంలో ఇరుపక్షాల వారూ ప్రదర్శిస్తున్న పట్టుదల ఫలితంగా అసలు సంప్రతింపులే పూర్తిగా భగ్నంకావచ్చు. ఆ పరిణామాన్ని నివారించకపోతే పర్యవసానం మహాదారుణంగా ఉండగలదు.

మారిసన్ ప్రకటనకు సమాధానంగా ప్రావ్దా పశ్చిమ రాజ్యాలపై చేసిన ఆరోపణలన్నీ సహేతుకములనే అభిప్రాయం రష్యా ప్రజలకు కలిగి, ప్రావ్దా పశ్చిమ విభేదాలను తొలగించడానికి జరిగే ప్రయత్నాలన్నీ ప్రారంభం కాకముందే విఫలం కాగలవు.

ఈ అణుశక్తి యుగంలో మన జీవితం

బెర్ట్రాండు రస్సెల్

[నోబెల్ బహుమానమును పొందినట్టియు, జగద్విఖ్యాత వేదాంతియునగు బెర్ట్రాండు రస్సెలుగారు "అణుశక్తి యుగంలో మన జీవితం" అనే శీర్షికతో బ్రిటిష్ రేడియో ద్వారా ఇంగ్లాండులోని ప్రజలకు ఆరుప్రసంగములు చేశారు. ఈ ప్రసంగాలు వరసగా ఆంధ్రపత్రికలో ప్రకటింపబడును. పరిచయ ప్రసంగ పాఠాన్ని ఈరోజు పత్రికలో ప్రకటిస్తున్నాము]

ఈ ప్రసంగములను ఉపక్రమించుటకు ముందుగా ఉపోద్ఘాతంగా, బెర్ట్రాండు రస్సెలుగారు యిలా అన్నారు – "వర్తమాన కాలములో మనలను వేధించుచున్న అగమ్యగోచరావస్థకుగల మూలకారణములను పూర్తిగా నిర్దుష్టంగా స్పష్టీకరించవలెనని యీ ప్రసంగములను నేను సంకల్పించాను కాని, యీ వర్తమానయుగంలో ఆత్మస్థైర్యోత్సాహములకై మనకు ఉన్నంత ఆధారావకాశం ప్రపంచచరిత్రలో యిది వరకెన్నడూ లేదనే విషయమునుకూడా స్పష్టీకరింపగోరుచున్నాను]

ఈ కాలంలో చాలామందికి విషాదభావంతో భవిష్యత్తును గూర్చి దినులపడడం ఒక అభ్యాసమాతోంది. ఇటువంటి చిత్తప్రవృత్తి సమర్థింపదగినదికాదని నాకుతోస్తోంది. ప్రస్తుత పరిస్థితులలో అనేక చిక్కులున్నూ, పొంచి పైబడనున్న ఉపద్రవములున్నూ ఉన్నమాట వాస్తవమే. కాని, యీ చిక్కులన్నియు భరింప శక్యమైనవే. ముందున్న ఉపద్రవాలు కూడా మనం దాటిపోగల్గినవే యని నా గట్టినమ్మకం. మనలను ఆవరించిన యీ అగమ్యగోచరావస్థకు గల మూలకారణాలను పూర్తిగా యథాతథంగా రూపొందించి ప్రసంగాలలో వివరీకరించవలెనని సంకల్పించాను. కాని వర్తమానయుగంలో మనకు ఆత్మస్థైర్యోత్సాహములకై ఉన్న ఆధారావకాశం ప్రపంచచరిత్రలో యిది వరకెన్నడూ ఉండలేదని కూడా మనవిచేయదలంచుకున్నాను.

మళ్లీ మూడో ప్రపంచ యుద్ధం రాకతప్పదానికి సిద్ధంగా ఉన్నదేమో అని సందేహం మన పట్లకు వ్యవహారాలలోను, మన ప్రయోజనకర వ్యవహారాలలోను ఎది అలా చించివా, ఏది సంకల్పించినా మనలను వెంటాడుతూ, మనలను ఆవరించి వుంటున్నది. కాని రోజులుగడచిన కొద్దీ, యీ ప్రమాదం తొలగిపోతుందనే ఆశ ప్రబలమౌతూ ఉంది. అచిరకాలంలోనే, పశ్చిమ రాజ్యకూటమి బలవత్తమై స్పష్టంగా అనేయము కాగలదు కాబట్టి ప్రాచ్య రాజ్యాల చెదరింపుల మూలంగా మనకు నిర్వాణపడవలసిన ఆగత్యమిక ముందులేదు. మీదుమిక్కిలి ఆధునిక శాస్త్రప్రజ్ఞబల్ల మనకు సిద్ధింపగల ఆనందసంధాయకములైన అనేక సుసాధ్యవిషయములను గూర్చి మనము యోచిస్తుండవచ్చును.

ఈ శాస్త్రజ్ఞానయుగంలోను, యీ యంత్రయుగంలోను మనము పవిత్రమైన దృష్టితో యోచించి, భావించవలెనంటే, మానవకోటిని సర్వసమగ్ర దృష్టితో చూడడం నేర్చుకోవాలి గాని మానవకోటిలోని యీ ప్రత్యేక వర్గం మీదగాని, ఆ ప్రత్యేకవర్గం మీదగాని విభిన్న దృష్టి నిలిపి యోచించడం కూడదు. ఆధునిక వ్యవహార వ్యాపారతంత్రము మూలంగా, రాజకీయంగాను, ఆర్థికంగాను పెద్దవారు రాజ్యాలవారు వీరీభవించడం అంతకంతకు సుసాధ్యం అయింది కనుకటికంటే అవసరం కూడా అయింది. ప్రపంచంలో ఎక్కడైనాసరే, ప్రజాదారిద్ర్యం అనేది ఉండకలసిన అవశ్యం ఇకమీదట లేదు. బద్ధవైరములు, శత్రుత్వాలు అనేవి కనుకటియుగంలో ఒక జంతులక్షణంగా ఆత్మరక్షణ ధర్మంగా ఉండేవి. జీవితావసర వస్తుసంపత్తియొక్క కొరత అనివార్యంగా ఉంటున్న ఆ పాతియుగంలోని పాతవాసనలే, ఆ చిత్తప్రవృత్తులే, యింకా యీ యంత్రయుగంలో కూడా మిగిలి ఉన్నాయి.

ఒక్కమనిషియొక్క భుక్తికావలసిన వస్తుపదార్థం కంటే, చాలా అధికంగా ఒక్క మనిషి చేసే కష్టంవల్ల యీకాలంలో ఉత్పత్తి చేయవచ్చు అయితే, అందుకుగాను మానవులు పరస్పరం పోటీపడడం కంటే, పరస్పరంతోడ్పడడం నేర్చుకోవాలి కనుకటికాలంలో ప్రపంచంలో కావలసిన వస్తుసంపద కొరతగా ఉండేది. ఈ వస్తులేమి కాలంలో అలవాటైన పోటాపోటీ తత్త్వము, సంకుచిత స్వార్థాభావములతోనే ఇంకా మానవజాతులు ప్రవర్తిస్తూ ఉండడం వల్లనే యీ జాటిదురవస్థలన్నీ ప్రపంచంలో కలుగుతున్నాయి నేడు ప్రపంచంలో వస్తుకొరత అనేది ఏమైనా వున్నట్లయితే, అది ప్రకృతి సిద్ధమైనదికాదు అది కేవలము మానవుల బుద్ధిలోపమే కనుక వల్లనే పరిణామదృష్టిలోతో, విశేషంగా వ్యవహారిస్తే, 50 ఏళ్లల్లో ప్రపంచమంతటికీ కావలసిన వస్తుసంపద తామరతంపరగా ఉత్పత్తిచేసి సప్లయి చేయవచ్చు ఈ రోజున కనుకటికాలపు దరిద్ర ప్రాంతాలుగా ఉన్నటువంటి వాటినికూడా సుఖీకరించవచ్చు కాని, యిదంతా పెద్ద పేరవలెనంటే, ఇతరదేశాల ప్రజల పందరినీ, మిత్రభావంతో పరిగణించడం మనం నేర్చుకోవాలి గాని శత్రుభావంతోగాని, వారు మన పోటీదారులనే భావంతోగాని ప్రవర్తించకూడదు.

మానవులు తమ జీవితంలో మూడు విధాలుగా సవ్యమైన అనువర్తనము లేక అనేక యిబ్బందుల పాలవుతున్నారు. భౌతిక ప్రకృతితో సంబంధించిన విషయాలలోను, తమ పాటి యితర మానవుల విషయములోను, తమ ఆత్మ ప్రవృత్తి విషయములోను చక్కని సమన్వయ ధోరణి లేక పెడిపోతున్నారు ప్రకృతి ధర్మములకు అనుగుణముగా జీవితమును నడిపించడం భౌతిక శాస్త్రజ్ఞానమునకు సంబంధించిన విషయం తమతోటి ప్రజా సమూహంతో పొత్తులకొరకు అనువర్తించడం రాజ్యాంగ ధర్మములకూ ఆర్థిక వ్యవహార సూత్రములకూ, సంబంధించిన విషయం ఆత్మ ప్రవృత్తికి సంబంధించిన కనుదమరుపు విషయములన్నియు, విచ్ఛిన్నత్వాలలో ప్రయోగించి చెప్పినట్లయితే మన సంబంధమైన విషయం

మన సొంత వ్యవహారసంబంధములే అనేక మనస్తాపములతో, బాధలతో, క్షీణితలేకపోకుండా, ఆత్మసంతోషభరితంగా ఉంటున్న సందర్భంలో, మనతోటి మానవులతో గురించిన మన వ్యవహారసంబంధములు సవ్యంగా తృప్తికరంగా ఉండగలవని నేను నమ్మను. మనలో అంతర్గతంగా ప్రశాంతమైన సమస్థాయి అనేది ఒకటి ఉంటే, యితరులతో గురించిన మన ప్రవర్తనయందు పొందికస్థితి అనేది రూపంలోనే అది ప్రతిబింబిస్తుంది. మనలో అంతర్గతమైన సమరసభావము, స్వతంత్ర స్వయంకల్పనా శక్తిగల స్వయంసమర్థ జీవితమును ప్రతిఫలింపజేస్తుంది అటువంటి జీవితవిధానంలో, మానవుల భావాలు సంకుచితంగా ఉండక, బహుముఖ్యంగా ఉంటాయి. అటువంటి జీవిత విధానంలో, మానవుడు పాదింపగోరెడి లక్ష్యంమీదనే దృష్టినిల్పి అందులో నిమగ్నుడై ఉంటాడుగాని, ప్రస్తుతవస్తువులో జరుగుతున్న కార్యకలాపమునుచూచి భీతి చెందడు.

ఈ మానవులలో చాలా మందికి హృదయాంతర్గతములైన భయభ్రాంతులు కొన్ని ఉన్నాయి ఈ ప్రకృతిలోని మహాశక్తులను మానవుడు స్వాధీనంచేసికోవటంవంటి యుగంలో పుట్టి మనకు సంక్రమించిన భయభ్రాంతులివి అందువల్లనే యితర మానవుల యెడలకూడా శత్రుభావంతో కూడిన భయం ఉండేది మనం ఇంతకంటే నిర్భయంగా జీవించడం నేర్చుకోవాలి గాని శత్రుభావంతోగాని, వారు మన పోటీదారులనే భావంతోగాని ప్రవర్తించకూడదు.

బాలి అయితే, ముందున్న ప్రమాదాలే ప్రపంచములను సవ్యంగా గమనించకూడదని అర్థంకాదు. కాని, మూఢవిశ్వాసములకు జనులకు అర్ధరాత్రివేళ స్మశానంలోకి వెళ్ళినప్పుడు దయ్యాలు ఉంటాయని భయించడంవల్ల వారిని అవహించే భయంవంటి భయంమాత్రం మనకు ఉండకూడదు ఇటువంటి భయమే మానవజీవితంలో అనేక విషయాలలో వర్తిస్తోంది దానిమూలంగా మన అంతరంగిక జీవితంలోను, బహిరంగ జీవితంలోను ఎంత విషాదావస్థ సంభవిస్తున్నదో మనము సరిగ్గా గ్రహించడంలేదు

పాత చిత్త ప్రవృత్తి తగదు

అటువంటి భయభ్రాంతి మూలంగానే మనిషికి మనిషికిగాని, ఒకవర్గానికి యింకొక వర్గానికిగాని ద్వేషవైషమ్యం అనేది కలుగుతోంది సామాన్యజనులకు గట్టెక్కడానికి వీలు లేనట్లుగా కన్పించే కష్టాలను సులభముగా దాటిపోగల నిర్భయత్వం, మనో నిశ్చలత్వంగల పదాచిదానందమూర్తులైన సత్పురుషుల్ని మొకటి మానవోపధిని కాన్పిస్తున్నది అటువంటి భయకరహితులైన, నిర్మలానంద పురుషులే యితరుల విషయములోకూడా ప్రేమామకారములతో ప్రవర్తించగలరు

అటువంటి సజ్జన బృంద మొకటి నాకంటికి కన్పిస్తున్నది ఈసజ్జన సమాజము యితరులనుకూడా తమ మంచి మార్గములోనికి ఆకర్షిస్తున్నది వెనుకటి యుగాలవాటి, కల్మష చిత్తప్రవృత్తి యున్నూ, సంకుచిత భావమున్నూ, స్పర్ధ వైషమ్యము లున్నూ, అధునికయుగానికి తగనవి లోకాన్ని ప్రభోధిస్తోంది అట్టి కల్మషప్రవృత్తి యింకా మనల విడువకుండా ఉన్నట్లయితే, ఇదివరకు సంభవించిన మహాప్రపంచ సంక్షోభములకంటె అతి దారుణమైన సంక్షోభము సంభవించ గలదు. అలాకాకుండా, పరస్పరసహకారంవల్ల ఎటువంటి మహాకార్యములను సాధింపవచ్చునో గ్రహించి, మానవులు నిర్భయస్వేచ్ఛా జీవులై, మనుజాతియు భరితులై, స్వయంకల్పనా సమర్థులై ప్రవర్తింపజేర్చివలడల, మానవకోటి కనివిని యెరుంగనటువంటి, సౌఖ్యానందములే గాక, చేతి శాత్మకమైన జీవకోటి కెరుకపడనటువంటి, అఖండ సౌఖ్యానందములను సమకూర్చగలరు.

నేటిమన జీవితప్రపంచం విషమావస్థలోఉంది ధైర్య నిర్వాసంగాని, భయభ్రాంతిగాని, అనుభవసిద్ధమైన ఫలితాంశములను చూపిస్తాయి భయమనేది మనలో ప్రబలమౌతూ ఉంటే యెడల, మనోసంక్షోభమే ధారావర్తకమౌతుంది అలాకాకుండా, మానవులు ఆత్మస్థైర్యం భరితులై సుధృఢసంకల్పులై యున్న యెడల, కేవలము ఊహామాత్రముగా మాత్రమేగాక, అంతరాత్మలో కూడా గాఢనిశ్చయముతో ఉన్నయెడల, వారు తలపెట్టినపని తథాస్తుఅవుతుంది ఈ కాలంలో మానవప్రజ్ఞాప్రాబల్యం ఎంత వృద్ధి పొందినదంటే, యీ మానవకోటి మన పూర్వకోరికసంకల్పించుపంటే, సౌఖ్యానందములతో వర్ధిల్లగలదు. మనం అనుభవించే కష్టమంతా, మన బుద్ధి జాడ్యంచేత అనుభవిస్తున్నాము—కాని, మనము అంతరంగ శుద్ధిగా మన పూర్వ భవిష్యత్తు విషయములో ఆశాభరితులమైనయెడల యీ ప్రపంచము అనతి కాలములోనే ఆనందమయము కాగలదు

అక్టోబరులో బట్టల ధరలు ఇంకాతగ్గవచ్చు

శ్రీ మెహతాబ్ వివరణ

కలకత్తా, ఆగస్టు 2. అక్టోబరులో బట్టల ధరలు ఇంకా తగ్గగలవని తాను భావిస్తున్నట్లు కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీహరికృష్ణ మెహతాబ్ నేడిచ్చట వెల్లడించారు.

బొంబాయినుంచి కటక్‌కుపోతూ శ్రీ మెహతాబ్ నేడిచ్చట ఆగారు. ఈ సందర్భంలో తన్ను కలుసుకొన్న పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ప్రతి పరిధరా బాగుగా వున్నాలగువల్ల వస్త్రసమస్య పూర్వం కన్న ఇప్పుడు సయంగా వున్నదని, కొన్ని మిల్లుల్లో వస్త్రోత్పత్తి కంట్రోలు చేయబడిన కారణంగా వస్త్రాల ధరలుకూడా తగ్గాయని ఆయన అన్నారు. ఇండో పాకిస్తాన్ సంబంధాలు ఈ పరిక్రమను ఏమన్నా దెబ్బ తీస్తాయా అని ప్రశ్నించగా అట్టి స్థితి ఏర్పడుతుందని తాను అనుకోవడంలేదని మెహతాబ్ స్పష్టం చేశారు

చైనా ఇండియాలనుంచి ప్రవృత్తి ఎగుమతులు

బొంబాయి, ఆగస్టు 2: చైనా, సిలోన్ దేశాలకు భారతదేశం నుంచి ప్రవృత్తి ఎగుమతులకు అనుమతిస్తూ ఎగుమతుల డిప్యూటీ చీఫ్ కంట్రోలరు నేడొక ప్రకటన చేశారు

వుండప్రవృత్తి ఎగుమతుల అనుమతి

బొంబాయి, ఆగస్టు 2 వుండప్రవృత్తిని ప్రవృత్తి తుక్కును పాకిస్తాన్‌కు విదేశాలకు అన్ని దేశాలకు ఎగుమతి చేయవచ్చునని ఎగుమతుల కంట్రోలు కార్యాలయంవారు ప్రకటించారు

అయితే ఈ ఎగుమతులు గూడా బ్రాహ్మణేతర దికంబరులకూ నేనని వ్రాసి ఇచ్చిన అన్ని దేశాలకు ఎగుమతి చేయవచ్చునని తాను భావిస్తున్నట్లు కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీహరికృష్ణ మెహతాబ్ నేడిచ్చట వెల్లడించారు.

బొంబాయినుంచి కటక్‌కుపోతూ శ్రీ మెహతాబ్ నేడిచ్చట ఆగారు. ఈ సందర్భంలో తన్ను కలుసుకొన్న పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ప్రతి పరిధరా బాగుగా వున్నాలగువల్ల వస్త్రసమస్య పూర్వం కన్న ఇప్పుడు సయంగా వున్నదని, కొన్ని మిల్లుల్లో వస్త్రోత్పత్తి కంట్రోలు చేయబడిన కారణంగా వస్త్రాల ధరలుకూడా తగ్గాయని ఆయన అన్నారు. ఇండో పాకిస్తాన్ సంబంధాలు ఈ పరిక్రమను ఏమన్నా దెబ్బ తీస్తాయా అని ప్రశ్నించగా అట్టి స్థితి ఏర్పడుతుందని తాను అనుకోవడంలేదని మెహతాబ్ స్పష్టం చేశారు

కృష్ణా - పెన్నార్ ప్రాజెక్టు నిర్మాణం

పని కొనసాగించడానికి నిర్ణయం

హైదరాబాదు, ఆగస్టు 2: సవరింపబడిన రూపంలో కృష్ణా పెన్నారు ప్రాజెక్టును మొదలుపెట్టి పని జరిపించడానికి ఈసుధ్య ఢిల్లీలో జరిగిన రాష్ట్రనిర్మాణశాఖల సభయందు నిశ్చయింపబడింది కృష్ణానది నీళ్లను ఆయా రాష్ట్రాలు పై దామాషాను పంచుకోవలసింది కూడా ఆసభవారు నిర్ణయించారని అధికార పూర్వకంగా ఇవాళ తెలియవచ్చింది

సభవారి నిర్ణయం మేరకు మద్రాసుకు నూరింట 46½ వంతులు, హైదరాబాదుకు 28 వంతులు, బొంబాయికి 24 వంతులు, మైసూరుకు 1½ వంతు లభిస్తాయి.

ఈనిర్ణయంపైన వ్యాఖ్యానిస్తూ యన్ జి రంగాగారిలా అన్నారు ఇందువల్ల కడపజిల్లాలోని తక్కటి భూములు బతికిపోతాయి. లేకుంటే అవి మునిగిపోయి వుండేవి

పులిచింతల (కృష్ణా రిజర్వాయరు) ప్రాజెక్టు విషయమై మద్రాసు ప్రభుత్వంవారు ఆసభలో ఒత్తిడి తేకుండాపోరంగారావు అసంతృప్తి వెల్లడించారు ఆప్రాజెక్టు సద్యః ఫలితం ఇవ్వనలిగినదనీ, రాష్ట్రంలోని ఆహారపరిస్థితిని కాస్త పరదడానికి అది ఎంతో ఉపకరించి వుండేదనీ రంగాగారన్నారు దానికయ్యే పెట్టుబడిఖర్చుకూడా అట్టే ఉండదనీ, ఇప్పుడైనా మించిపోయిందే లేదనీ ప్రభుత్వంవారు ఇప్పుడైనా అవిచలితం ఎత్తుకోదగుననీ ఆయన వెల్లడించారు

లాభానికి గాంధీపేరు ఉపయోగించరాదు

వర్తకులకు భారతప్రభుత్వ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 2 వ్యాపారంలో లాభాలు పొందడానికి జాతిజనకుడైన గాంధిమహాత్ముని పేరును ఉపయోగించరాదని భారతప్రభుత్వంవారు ఒక ప్రకటనలో వర్తకులను హెచ్చరిస్తున్నారు " గాంధిమహాత్ముని పేరును లేక బొమ్మను ట్రేడ్ మార్కులుగా ఉపయోగిస్తున్నారని ప్రభుత్వంవారికి తెలియవచ్చింది శాసనం ద్వారా యిట్టి వారిపై చర్య తీసికొనవచ్చును కాని జాతిజనకునికి సంబంధించిన విషయాల్లో ఇట్టి చర్య అవసరం కాకూడదు కనుక ఈ అలవాటును వర్తకులు మానవలసివున్నది మహాత్ముని పేరును లాభానికి ఉపయోగిస్తున్న సందర్భాలను ప్రభుత్వంవారి దృష్టికి తీసుకొనిరావాలి' అని ప్రకటన తెలుపుతున్నది

కమ్యూనిస్టు దేశాలకు వర్తక సౌకర్యాలు రద్దు

అమెరికా ప్రభుత్వ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 2. చైనా, తదితర కమ్యూనిస్టుల అధీనంలో వున్న రాజ్యాలకు అమెరికా కల్పిస్తున్న వర్తక సౌకర్యాలను రద్దుచేయవలసిందిగా ట్రూమన్ నేడు ఉత్తర్వులుజారీ చేశారు ఆగస్టు 31 నుంచి ఈ సౌకర్యాలు రద్దయిపోతాయి

ఈ ఉత్తర్వువల్ల చైనాతోపాటు, అల్బేనియా, ఎస్టోనియా, సోవియట్ ఆక్రమిత జర్మన్ భూభాగము, కమ్యూనిస్టుల అధీనంలోవున్న ఇండోచైనా ప్రాంతం, కమ్యూనిష్టు కొరియా, యుగోస్లావ్ ద్వీపాలు, లాట్వియా, లిథ్యూనియా, అవుటర్ మంగోలియా, తుప్నియా, దక్షిణాఫ్రికాలకు వీటికికూడా ఈవర్తక సౌకర్యాలు వుండవు

జెకోస్లోవేకియాతో వర్తక సంబంధాలు తెంచుకోడానికి నిశ్చయించుకున్నట్లు గత రాత్రి అమెరికా ఒక ప్రకటన చేసింది

కారణం ఏమీ లేకుండా అమెరికా పౌరులను జెక్ ప్రభుత్వం అరెస్టు చేస్తూ వుంటటం ఇందుకు ఒక కారణంగా పేర్కొన బడింది

ఇండియా పాకిస్తాన్‌లలో చతుర్థ సూత్ర కార్యక్రమం

వాషింగ్టన్, ఆగస్టు 1: ట్రూమన్ చతుర్థసూత్ర కార్యక్రమాన్ని అనుసరించి ఇండియా, పాకిస్తాన్‌లలో పరిక్రమలను అభివృద్ధిలోకి తెచ్చేందుకుగాను కొన్ని అమెరికన్ కంపెనీలతో కాంట్రాక్టులు వ్రాసుకొన్నట్లు అమెరికా వాణిజ్యశాఖవారు ప్రకటించారు.

వెల్లింగ్టన్, ఆగస్టు 1: ఆస్ట్రేలియా, న్యూజిలాండ్లలో పాకిస్తాన్ హైకమిషనర్‌గా పనిచేస్తున్న యూసఫ్ హారూన్ నిన్న నిడ్నీనుంచి ఇచ్చటకు వచ్చారు

ఇండియా పాకిస్తాన్‌లమధ్య తగాదా వారుణరూపం దాల్చకుండా వుండేటట్లు తన ప్రాధాన్యాన్ని న్యూజిలాండు ఉపయోగించాలని కోరడానికి తాను ఇచ్చటకు వచ్చినట్లు ఆయన అంగీకరించారు.

పరిస్థితి దారుణరూపం తాలుస్తున్నది ఎవరుబచ్చి దీన్ని పరిష్కరిస్తామన్నా, మేము వారిని అంగీకరించడానికి సిద్ధం అని ఈ పాకిస్తాన్ హైకమిషనర్ స్పష్టంచేశారు.

చక్కెర విక్రయానికి మిల్లులకు అనుమతి

న్యూఢిల్లీ, ఆగస్టు 2 పందదార ఫాక్టరీలవారు స్వంతంగా పంచదారను నేటినుంచి అమ్ముకోవచ్చునని ఆహార శాఖవారు ప్రకటించారు

ఏ మిల్లులైతే, తమ ఉత్పత్తికోటాకు మించి పంచదారను ఉత్పత్తిచేస్తారో, అవి ఆ అధికంగా ఉత్పత్తి చేయబడిన పంచదారలో సగంపంచదారను స్వంతంగా అమ్ముకోవచ్చునని అదివరకు ప్రభుత్వంప్రకటించి వుంది ఆ ప్రకటనను అనుసరించే ఇప్పుడీఅనుమతిని ఇచ్చింది

ఈ ప్రకారంగా ఇప్పుడుమిల్లుల ద్వారా విడుదలఅయ్యే పంచదార 14 వేల టన్నులు.

క్షయవ్యాధికి నవ్య దివ్యౌషధం

బొంబాయి, ఆగస్టు 2

"ఎంబైకిన్" అను పదార్థములో నుండి "వారిడిన్" అనే ఒక ఔషధము అమెరికాలోని "లీ-డెర్లీ" ఔషధశాల వారిచే తయారు చేయబడింది ఊపిరితిత్తులను బాధించెడి క్షయ వ్యాధులలో చాలా క్లిష్టమైన పరిస్థితులలో యీ ఔషధమును వాడిచూడగా దివ్యముగా గుణమిచ్చినది. బొంబాయిలోని ఒక ఆసుపత్రిలో మొదటిసారిగా దీనిని వాడిచూచారు. కరీరములోని అంతర్భాగములందు గడ్డకట్టిన రక్తమును పల్చబడునట్లు చేసి ద్రవింప చేస్తుంది. చిక్కబడిన చీమును, పూడిపోయిన ఇతర శరీర ధాతుపదార్థములను పల్చన చేసి ద్రవీభూతము చేయగలశక్తి యీ మందుకు ఉంది వ్యాధిగ్రస్త శరీర భాగాలనుండి అదుష్ట పదార్థమును అప్పుడు, శస్త్రపరిహార సహాయంలేకుండానే శరీరములోనుండి బయటకు పోయేటట్లుగా చేయవచ్చు.

వచ్చే జనవరిలో దేశవ్యాప్త ఎన్నికలు

చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ సుకుమార్ సేన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 1. నూతన రాజ్యాంగ విధానమును అనుసరించి ఒక్క హిమాచల ప్రదేశ్‌లో తప్ప తక్కిన అన్ని రాష్ట్రాలలోను జనరల్ ఎలక్షన్లు 1952 సం॥ జనవరి మొదటివారంలో జరగతలని చీఫ్ ఎలెక్షను కమిషనరు శ్రీ సుకుమార్ సేన్ నేడు పత్రికా ప్రతినిధుల సభలో ప్రకటించారు.

వోట్లు పుచ్చుకోవడం మూడు వారాల పర్యంతం జరుగుతుంది రాబోవు ఫిబ్రవరి 20 నాటికి వోట్ల లెక్కింపు ముగుస్తుంది.

హిమాచల ప్రదేశ్‌లో ఈ సంవత్సరం అక్టోబరు అంతములోనే ఎన్నికలు జరుగుతవి. ఎందువల్ల సవరగా రాబోవు సమంబరు నుండి 1952 సం॥ మార్చి, ఏప్రిలు మాసాలవరకు ఆప్రదేశంలో దట్టంగా మంచు పడుతుంది భారత యూనియన్ అధ్యక్షుని ఎన్నికలన్ని రాష్ట్రాలలోను ఎన్నికలు ఖరీతాలు లేనిచో తరువాత 1952 సం॥ మార్చిలోగాని, ఏప్రిల్‌లోగాని జరుగుతుంది

భారతదేశంలో 25 కాంగ్రెస్ రాష్ట్రాలు కలవు. వీటిలో 22 రాష్ట్రములందు ప్రదేశ్ ఎన్నికల సంఘాలు యేర్పడినట్లు ఏ ఐ సి సి కార్యాలయానికి వర్తమానం అందింది. పెప్సు శేరళ కాంగ్రెస్ రాష్ట్రాలలో ఆగస్టు 5 న ప్రదేశ్ ఎన్నికల సంఘాలు యేర్పడుతవని తెలుస్తున్నది. ఉత్తర ప్రదేశ్ ఎన్నికల సంఘం యింకా యేర్పడలేదు పాతకాంగ్రెస్ నియమనిబంధనావళి ననుసరించి ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ సంఘంవారు ఒక ఎన్నికల సంఘాన్ని యేర్పరిచి యుండిరి కాని నూతన నియమ నిబంధనావళి ననుసరించి ఈ ఎన్నికల సంఘాన్ని యేర్పరచాలని కాంగ్రెస్ కార్యాలయం వారు ఆదేశించారు. రాబోవు ఎన్నికలలో రాష్ట్ర

కావలెను

గొప్పరకం క్యాలెండర్లకు ఆర్డర్లు సంపాదించటానికి కొద్దిమంది ఏజంట్లు కావాలి. దరఖాస్తుదారులు అర్హతి కలవారై యుండవలెను. కాంపిల్సుకు కమీషనుగాని డిపాజిట్టుగాని కావలెను. National Calendar Mfg, Co., Howrah.

పోలీస్ డిపార్టుమెంటు
(ఫైర్ సర్వీస్ బ్రాంచి)
వేలం నోటీసు

అంబ్యులెన్సు MDO 119-V 8

ఫోర్డు 1940-ఏలూరు ఫైర్ స్టేషను వద్ద బహిరంగ వేలములో 10-8-51 లేదీ ఉదయము 10 గంటలకు అమ్మబడును. అమ్మకము మరతులు దినపు సంతకముదాటుటనుండి పొందవచ్చును.

బి. బి. శాస్త్రి,
డిస్ట్రిక్టు ఫైర్ ఆఫీసరు,
మచిలీపట్టణము

ధాతువర్ధని

ఉక్లసష్టమునకు ప్రతి స్త్రీపైనది కాక నొప్పులు, బలహీనత, గుండెదడ, మేహములు, నిద్రాక్షి, అతిమూత్రం మొదలుగా గల వంశోగత క్షీణిస్తున్న వృద్ధివరకి అరికి వంశోగత క్షీణిస్తున్న వృద్ధివరకి అరికి వైద్య దూబుంటు సుబ్రహ్మణ్యం ఇండియన్ మెడికల్ హౌస్ బకింగ్ హాంపేట - విజయవాడ 2 (అమ్మకాలు కలవు)

కార్బైడ్ గాస్ లాంతర్లు

మంచి కాంతి గలవి రు 18/లు మాత్రమే. పోస్టేజి రు 5/- అదనము. పదేండ్లు గ్యారంటి. ఈ తగ్గింపు ధర 8 వారాల వరకు మాత్రమే. మంచి ప్రకాశవంతమైన వెలుతురు. పెండ్లి మొదలైన కార్యములకు మిక్కిలి ఉపయుక్తమైనవి. 8 వారాల తర్వాత ధరిడు రు 36/-

FREE INDIA TRADING Co.
Post Box No 6869, Calcutta 7



సపత్ లోషన్

కామర, గజ్జి, ఎగ్జిమా మొదలగు చర్మవ్యాధులకు అమోఘమైన మందు. ప్రతి బోతలు అమ్మబడును

SAPAT & CO,
(13 BOMBAY2
మద్రాసు ఏజంట్లు:
కె.బల్లారాయ్ అండ్ కో
260 నైనాప్పనాయకన్ వీధి మద్రాసు

స్టాకిస్టులు కావలెను

బహిష్కు ఏ కారణం వలన ఎంత కాలంగా విరిగిపోయినా, "మందికి రేచని" ఉపయోగిస్తే, 14 గంటలలో విరపాయంగా మలభంగా బహిష్కు అవవచ్చును. అమోఘంగా పని చేస్తుంది. కాంట్రాక్టు వ్రాసి ఇస్తాము గవర్నమెంటు రిజిస్టర్డ్. గ్యారంటీడ్ రు 6-0-0

"దంపత్-సుఖ" మీ ఇష్టానుసారం సంతాన నిగ్రహం అమోఘంగా పని చేస్తుంది విరపాయమైనది; శాశ్వత గుణ మిచ్చేది. రు. 6-0-0 తాత్కాలిక గుణ మిచ్చేది రు. 3-0-0.

వి వి అర్థు 14 అణాలు ప్రత్యేకం శక్తి "మదన విలాస్ రసాయన్" విర్విత్తి కృతను. నరాల దౌర్బల్యం, శక్తి హీనత మందగొట్టుతనం మున్నగు వాటిని అత్యద్భుతంగా పారదోలుతుంది 75 రూపాయలు ఉపయోగిస్తేచాలు. దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి వెల రు 3-0-0

KAVIRAJ C KABYATIKTHA
70, cornwalis street Calcutta 6.

కుష్ఠు * బొల్లి

కష్టతరమైన మేహమచ్చలు, సెగ, కుజాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితం జి వి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) "భాస్కర క్రమము" గోపాలపురం, తూ గోదావరి

'తిరిగి కాంగ్రెసులో చేరండి'

రంగాగారికి బలరామకృష్ణయ్య గారి విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 1 రాజీనామా ను ఉపసంహరించుకొని యిటీవల మళ్లీ కాంగ్రెసులో చేరిన దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు ఆచార్య. జి. రంగాగారికి లేఖ వ్రాస్తు యేదో లేని ప్రతిష్టకోసం ప్రాపులాడక మళ్లీ కాంగ్రెసులో చేరండని విజ్ఞప్తిచేశారు

స్వతః యిష్టంలేకపోయినా కేవలం స్నేహధర్మాన్ని పాటించే రంగాగారితోపాటు ఏప్రిల్ 12 న తాము కాంగ్రెసునుండి బయటకు వచ్చామని చెబుతూ రంగాగారి ముద్దేశించి బలరామకృష్ణయ్యగారు తమ లేఖలో యిలా అన్నారు.

ఆకాంగ్రెసునుండి మీరు నిష్క్రమిస్తున్నప్పుడు కొందరు మిమ్ము తప్పుదారి పట్టించారని, కొందరపాటు చర్యకు పురికొల్పారని తీరికగా కర్తవ్యాన్ని ఆలోచించే వీలేని ఉద్రిక్త వాతావరణంలో మిమ్మల్ని లొంగదీసుకొన్నారని నేను మనస్సులో బాధపడుతున్నాను. 'రంగాగారి ఓటమి ప్రకాశంగారి విజయమని' కాళేశ్వరరావుగారు చాటుగాను, బహిరంగంగాను పదేపదే అన్నట్లే అయింది"

కాంగ్రెసునుండి బైదొలగి నప్పటి నుంచీ నేను, మనం ఎందుకు బైదొలగామా అని తీవ్రంగా వ్యధపొందుతూనే ఉన్నాను. బెంగుళూరు ఎ ఐ సి సి సంజీవరెడ్డిగారు, రాజాజీ మీపట్ల మంచి అభిప్రాయం కలిగిఉన్నారని తెలుసుకొని వారిద్దరినీ కలుసుకొమ్మని మిమ్ము అర్థించాను. కాని ప్రయోజనం లేదు. బహదూరులాల్ శాస్త్రిగారు మరణించినప్పటికీ, పార్టీస్థానాన్ని పట్టి దేశానికి ప్రమాదం సంభవించే చట్టాన్ని నప్పటికీ, ఆంగ్లో - అమెరికన్ కూటమి మనకు అనుకూలంగా లేనప్పటికీ, మీరు మీ వ్యక్తిగత పంథాను అనుసరిస్తున్నారు ఈ పరిస్థితులలో మనయిద్దరి వియోగము అనివార్యమైంది. నేను కాంగ్రెసులో చేరినందుకు ఆ పార్టీ నాకు చేసుకోవడ్డు మీరైనా లేనిప్రతిష్టకు ప్రాపులాడకుండా కాంగ్రెసులో చేరండని, కాంగ్రెసులో గౌరవప్రదమైన స్థానం మీకు లభించగలదని, కాంగ్రెసు ద్వారానే మీ లక్ష్యాలు సాధించుకోగలరని, ఆప్త మిత్రుడిలా, భక్తివిధేయులుగల అనుచరుడిలా హృదయపూర్వకంగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

పంచదారి పంపిణీ విధానం

ఆహారమంత్రి వివరణ

మద్రాసు, ఆగస్టు 1: ఆహార మంత్రి శ్రీ జే యల్. పి శోన్ విక్టోరియా నిన్న సాయంత్రం పిప్పర్ మెంటు మిఠాయి ఉత్పత్తిదార్ల సంఘంలో మాట్లాడుతూ పంచదార నిల్వలవుండి ఆదేపనిగా వాడిన చివరకు నిల్వ లేకుండా పోతుందని అన్నారు.

ఆహార మంత్రి గౌరవార్థం పిప్పర్ మెంటు మిఠాయి ఉత్పత్తిదార్లు నిన్న సాయంత్రం పెంటుమేరీస్ హోటలో అల్పాహారవిందు చేసి ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

శ్రీయుత యస్ ఎ మజీద్ యం యల్. ఎ. విజ్ఞప్తిలో కోటాలను 1948 ఏప్రియల్ నుండి 1949 మార్చి వరకు వాడకాన్ని బట్టి నిర్ణయించాలనీ, కనీసం వెలకు 20 బిల్ల పంచదార ఇప్పించాలనీ కోరారు.

మంత్రిగారు రాష్ట్రంలో పంచదార పరిస్థితిని వివరించి కోటాను నిర్ణయించే గడువును పెంచటగూర్చి సాధ్యమైనంత త్వరలో పరిశీలన చేయుంచెదమని వాగ్దానం చేశారు.

ఈ రాష్ట్రానికి కావలసిన దాంట్లో 8 వంతులు మాత్రమే ఇండియా ప్రభుత్వంవారు కేటాయిస్తూ వున్నారు రాష్ట్రంలో కావలసిన దాంట్లో సగం మాత్రంఉత్పత్తిఅవుతుంది. మిగిలినసగం కోసం ఇతరులమీద ఆధారపడాలి అవసర సమయంకోసం కొంతంతో అట్టి పెట్టుకుంటుంది నిల్వలను తీయటం మొదలయితే చివరికి నిల్వయే హరించి పోతుంది. ఇండియా ప్రభుత్వం మరబ్బాలకు మందులకుమాత్రం ప్రత్యేకత చూపించవచ్చిన అన్నారు అందువలన మీ విషయంలో సేకాశ చాలా మందికికూడా ధారాళంగా పంచదార ఇచ్చుటలేదు చిక్కులు తీరే పరిస్థితి మామూలు స్థాయికివచ్చే సూచనలుకనిపిస్తూ వున్నాయి. అయినా, వెలకు 20 బస్తాల పంచదార ఇచ్చుటకు వీలుండదు. పరిక్రమ వాళ్లనం అవాలని మా కోరికకాదు చిన్న పెద్ద పరిక్రమలు రెండూ వుండాలని మా ఆశయం చిన్న కంపెనీని పారీకంపెనీ స్థాయికి మార్చుటకుగాని పారీకంపెనీని చిన్న కంపెనీ స్థాయికి తీసుకొని వచ్చుటకు వీలులేదని మంత్రిగారన్నారు కార్యదర్శి, శ్రీ ఎ. డి భూపతి అభినందనలు తెలిపారు.

కంభం తాలూకాలో 25 రేషన్ షాపులు

కంభం, జూలై 27. ఈ తాలూకాలో భూదానలు లేనివారికి రేషను పంచేందుకుగాను 25షాపులస్థాపనకు ప్రభుత్వం పుత్రత్వు చేసింది అప్పుడే 15 షాపులు తెరిచారు. (స్వ. వి.)

మద్యనిషేధ శాఖ సిబ్బందిపై దౌర్జన్యాలు

కడప జిల్లాలో సంఘటనలు

కడప, జూలై 31: మద్యనిషేధ చట్టపుల్లంఘనలకు సంబంధించిన దాడులలో శిబ్బందిపై నిందితులు దౌర్జన్యం చేసిన క్రింది సంఘటనలను జిల్లా మద్యనిషేధ శాఖాధికారి ముస్తాఫాజాన్ గారు గత ఏప్రిల్, మే, జూన్ మాసాలలో తమశాఖ కార్యక్రమాన్ని వివరించారు. ఈ మూడు మాసాలలో 968 కేసులు రిపోర్టు చేశారు. ఆ క్రిందటి మూడు మాసాలలో 1,019 కేసులు రిపోర్టు అయినాయి. మొత్తం 198 దాడులు జరిగాయి. ఈ మూడు మాసాలలో పోలీసులు 346 కేసులు పట్టుకొన్నారు లైసెన్సు లేకుండా గంజాయి నిలవ వుంచుకొన్న 21 కేసులు పట్టుబడ్డాయి. అందులో హెచ్చుభాగం రాయచోటి తాలూకాలోనే చిక్కినవి పోలీసులు యీ శాఖతో బాగా సహకరిస్తున్నారు. ప్రజల సహకారం మాత్రం ఎప్పటిమాదిరిగానే అల్పంగా వుంది

ఇంతకుపూర్వం నెల నెలా జరిగే సలహా సంఘ సమావేశాలు యిప్పుడు మూడు నెలలకు ఒకసారి జరుగుతున్నాయి ఇందుకు కారణం పూర్వం తప్ప త్రాగేవారంతా యిప్పుడు నిష్పాపరులుగా తయారు కావటం కాదు; ఈ సమావేశాలకు 'కోరం' చాలటం లేదు. (స్వ. వి.)

అనంతపురంలో నీటి సరఫరా ప్రణాళిక ఖర్చు

ప్రభుత్వమే భరించాలని పుర పాలక సంఘ అభ్యర్థన

అనంతపురం, ఆగస్టు 1 ఈ పురి వారికి చాలినంత నీరు సరఫరా చేసేందుకు ప్రభుత్వం సూచించిన ప్రణాళికను గూర్చి పురపాలక సంఘంవారు మొన్నటి సమావేశంలో చర్చించారు. ఈ ప్రణాళికను అమలు జరిపేందుకు పురపాలక సంఘమువారి ఆదాయము చాలదు కనుక, మొత్తం వ్యయమునంతటిని ప్రభుత్వమే భరించ వలసిందిగా కోరుతూ హైదరాబాద్ గారు చేసిన ప్రతిపాదనను సభ్యులు ఆమోదించారు. పట్టణములోని రోడ్ల అభివృద్ధికిగాను పంచవర్ష ప్రణాళికను ఆమోదించి, రెండు ముఖ్య వీధులలో కాలు వేయటానికి, ఆరు అడ్డ రోడ్డులలో కంకర గరుకు వేయటానికి, గండు పండులలో నీమ్మెంటు రోడ్లు వేసి పువయోగాన్ని గూర్చి పరిశీలించటానికి తీర్మానించారు నీటిలో యీ ఏడాది జరుగవలసిన పనులకు పెండరులు స్వీకరించారు హైస్కూళ్లకు వలహాసంఘంలో పురపాలక ప్రతినిధులుగా పి. రామాచార్యులు, పి. సి. వెంకటసుబ్బయ్యగార్లు నియమితులైనారు. హైస్కూళ్లలో రేడియో స్థాపనకు అర్థగ్రాంటు యిస్తామనే ప్రభుత్వ సూచనను ఆధారంగా చేసి, రాజేంద్ర మునిసిపల్ హైస్కూలులో రేడియోను ఏర్పాటు చేయాలనీ, లోగడ జాటివెట్ల పోషణకుగాను తగినంత మంది కూలీలను నియమించాలనితీర్మానించారు. మున్సిపల్ హైస్కూలు ఆటస్థలానికి గాను 10½ ఎకరాల భూమిని పుచితంగా యిచ్చినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞత తెలిపారు (స్వ.వి.)

చిత్తూరులో లారీలద్వారా మంచినీటి పంపకం

చిత్తూరు, ఆగస్టు 1. సుమారు రెండు నెలలుగా యీ పట్టణవాసులు త్రాగనీటికై యింతింతవలాని యిక్కట్లకు గురియవుతున్నారు ఏ మూలనో ఒకటిరెండు బావులు తప్ప మిగిలిన అన్నిబావులలో నీటి చుక్కయినా లేదు. పురపాలక సంఘంవారు లారీలలో నీరుతెప్పించి పట్టణమంతటా రోజుకు రెండుపార్లు సరఫరా చేయిస్తున్నారు. (స్వ వి)

ఆలపాటి రవీంద్రనాథగారి సంపాదకత్వాన తెనాలినుండి వెలువడుతున్న జ్యోతిషము పత్రిక, ఆగస్టు 15వ తేదీ నుండి వారపత్రికగా వెలువడుతుంది.

భిక్షుకుల నైచ్యం

కార్వేటినగరం భిక్షుక గృహవాసుల చర్యపై జిల్లాబోర్డు తీర్మానం

చిత్తూరు, ఆగస్టు 1. ఈ జిల్లా బోర్డు సాధారణ సమావేశం నిన్న ఎన్. పి చంగల్రాయ నాయుడుగారి అధ్యక్షతనను జరిగింది జిల్లాబోర్డువారు కార్వేటినగరంలో నడుపుతున్న భిక్షుక గృహవాసులు 88 మందీ వారి కిచ్చిన పాత్రలు, దుస్తులు ఎత్తుకొని పారిపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పోయిన సొమ్ము దొరకనందున వాటికైన ఖర్చు రు. 471-6-0 లు కొట్టివేయు నిమ్మనియించారు ఈ సెలలలో యిక్కడకు రానున్న మంత్రి భక్తవత్సలం గారికి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు నీలం సంజీవరెడ్డిగారికి జిల్లాబోర్డు తరపున సన్మాన పత్రాలు సమర్పింప తీర్మానించుకొన్నారు. సంజీవరెడ్డిగారికి సన్మాన పత్రం సమర్పించే ప్రతిపాదనపై నారాయణశెట్టి (ప్రజాపార్టీ) గారు ఓటు చేయలేదు. చిత్తూరుజిల్లా, మైసూరురాష్ట్రాల సరిహద్దులలో త్రాగునీటికై త్వరలో యీ ప్రాంతానికి రానున్న ఆ రాష్ట్ర రాజ్యప్రముఖునకు సన్మానపత్రం సమర్పింప తీర్మానించుకొన్నారు పాఠశాలలు, రహదార్లు, నీటి సరఫరాలకు సంబంధించిన మరికొన్ని తీర్మానాలు చేశారు

చిత్తూరుజిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

చిత్తూరు, జూలై 31 ఈజిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం నిన్న రాత్రి 8 గం సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ. సి వెంకటరాజాగారి అధ్యక్షతన కాంగ్రెసు భవనమందు జరిగినది కార్యవర్గ సభ్యులే గాక, తాలూకా సంఘముల అధ్యక్ష కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు ఆర్ వెంకటరెడ్డి ఎం. ఎల్. ఎ మాజీ అధ్యక్షులు రామిరెడ్డిగారలు యిచ్చిన రాజీనామాను ఉపసంహరించుకొంటూ పంపిన అర్జీని రాష్ట్ర కాంగ్రెసు ఆమోదమునకు పంపుటకు తీర్మానించారు కాంగ్రెసు ప్రచారకర్తగా నియమింపబడి ప్రస్తుతం ప్రజాపార్టీలో చేరిన సుబ్బరామదాసుగారిని 1-8-51 నుండి తొలగించుచూ, జూలై నెల తీరం విషయమై ఆనెలలో ప్రచారం చేసిన పట్లు ఆధారం చూపినట్లయితే ఆలోచింపబడునని తీర్మానించారు ఈ తీర్మానం తరువాత సమావేశం లో కొంత వాగ్వాదము జరిగినది

సమ్మట అధ్యక్షులు రాజాగారు జిల్లాలోని కాంగ్రెసు వ్యవహారాలను గురించి జిల్లా కాంగ్రెసుపట్ల రాష్ట్ర కాంగ్రెసు వారి నిర్లక్ష్య భావమును గురించి స్థూలంగా మాట్లాడారు. అంతటితో సమావేశం సమాప్తమైనది

తిరుత్తనికి మంత్రిచంద్ర మౌళి రాక

తిరుత్తని, జూలై 29: స్థానిక పరిపాలనశాఖ మంత్రిక్లూరి చంద్రమౌళిగారు నిన్న నిక్కడకువచ్చిన సందర్భంలో పంచాయతీబోర్డు అవరణలో సభ ఏర్పాటైంది సభాధ్యక్షులలో కొపరాజు రాఘవయ్య చౌదరిగారు దైవప్రార్థనలు చేశారు. పంచాయతీ బోర్డు తరపున అధ్యక్షుడు డి. మునిరత్నం నాయుడుగారు తాలూకా కాంగ్రెసు తిరుత్తని పట్టణ సహకార బ్యాంకుల తరపున ఎం. నాగస్వామి నాయుడుగారు, కనకరాజు పేట చేనేత పారిశ్రామికుల తరపున మరోకరు సన్మానపత్రాలు సమర్పించారు మంత్రిగారు సమాధానమిస్తూ ప్రస్తుత దేశసమస్యలను వివరించారు చేనేత వారికి సమాధానం చెప్తూ వస్త్రోత్పత్తి యంత్రములు విద్యుత్ గింజరాదనే వాదం పనికిరాదని చెప్పారు. ప్రజలందరూ కాంగ్రెసుకే బలపరచాలని కోరారు సభకు కాసరసభ్యులు ఆర్. నాథమునిరెడ్డి, ఎం. దొరకన్ను, జిల్లా బోర్డు సభ్యులు పి గోపాలరెడ్డి, ఎం, నాగస్వామినాయుడు, పి. రామనాథ రెడ్డిగార్లు యితర అధికారప్రముఖులు హాజరైనారు. సభానంతరం మంత్రిగారు డి మునిరత్నం నాయుడుగారు యిచ్చిన తేనీటి విందులో పాల్గొన్నారు సుబ్రహ్మణ్యస్వామి వారి ఆలయానికి వెళ్ళి అర్చనలు గావించి, తిరుకోలనులో జరుగుతున్న తెప్పోత్సవాన్ని వీక్షించారు. తెప్పమీద కొలనుచుట్టి వచ్చారు రాత్రమునిరత్నం నాయుడుగారు ఏర్పాటుచేసిన విందుభోజనంలో పాల్గొని, తదనంతరం కారులో మద్రాసుకు వెళ్ళారు.

మార్కాపురంలో బియ్యంధర

మార్కాపురం, జూలై 26 ఈ పూరిలోబియ్యం మద్రాసు పడి 1-8 రు 1-10-0 మొదలు 1-12-0 వరకు అమ్ముతున్నారు ఈ వెలకొనలేని పామాన్యులు బాధపడుతున్నారు. డిపోలలో కూడా మెట్టభాగ్యాలు పరిశాదొరకడంలేదు. (స్వ వి)

హైద్రాబాదుకు రాజేంద్రబాబు రాక

నీకిందరాబాదు, జూలై 30 ఇండియా అధ్యక్షుడు డాక్టరు రాజేంద్రప్రసాదు గారు అధికారికత్యా మొట్టమొదటి పారి హైద్రాబాదుకు, ఆగస్టు 29-వ తేదీనాడు రానున్నారని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది ఆయన హైదరాబాదులో 8 రోజులూ, ఔరంగాబాదులో 2 రోజులూ గడుపదలచుకొన్నారు ఔరంగాబాదు వెళ్లినప్పుడు ఆయన అజంతా, ఎల్లోరా గుహలు కూడా చూచివస్తారు.

రివిజన్ దరఖాస్తు

న్యాయమూర్తుల విభిన్నాభిప్రాయాలు

హైదరాబాదు, జూలై 30. మాజీ మంత్రుల కేసులో ముద్దాయి రైతు నయూమిక్ జూబేరీ రివిజన్ దరఖాస్తుపై హైదరాబాదు హైకోర్టు డివిజన్ బెంచిలోని న్యాయమూర్తులిద్దరూ (ఎ యం అన్సారీ, మనోహర ప్రసాద్ గార్లు) నేడు వెరియొక అభిప్రాయం వెల్లడించారు.

అన్సారీగారు అర్జీకి అనుకూలం తెలుపగా, ప్రసాదుగారు దానిని తోసిపేశారు.

ఇక ఈ దరఖాస్తు అంతిమ పరిష్కారార్థం మూడవ న్యాయమూర్తి వద్దకు పంపుతుంది.

వీరరాఘవయ్య వినతి కొట్టివేత

హైదరాబాదు, జూలై 30 ఆయనను డిటెన్షనులో పెట్టడానికి కారణాలు తెలుపకపోవడం వలన కోరినదాన్ని నిర్ణయిస్తూ, హైదరాబాదు హైకోర్టు డివిజన్ బెంచివారు, అసలు కృష్ణాజిల్లా విజయవాడ వాస్తవ్యుడూ, ప్రస్తుతం హైదరాబాదు జైలులో డిటెన్యూగా ఉన్నట్టి పి వీరరాఘవయ్య అనే ఆయన పెట్టుకొన్న హెబియస్ కార్పస్ దరఖాస్తును కొట్టివేశారు

సాయుధ సంఘర్షణకు కమ్యూనిస్టులను తరిఫీదు చేయడానికై హైదరాబాదులోనికి 'దిగుమతి చేయబడిన' ఒక యువకుల జట్టులో ఇతడొకడని డిటెన్షనుకు పేర్కొన్న కారణాల్లో తెలుపబడింది.

సింగిరెడ్డి మల్లారెడ్డి అర్జీ త్రోసివేత

హైదరాబాదు, ఆగస్టు 1 డిటెన్యూ తరపున వాదించినట్లు డిటెన్షన్ ఉత్తరువు దురుద్దేశ్యంతో జరిగినట్లు అనుకోవడానికి సామగ్రి యేమీ కనిపించడంలేదంటూ హైదరాబాదు డివిజన్ బెంచివారు నేటిదినం సింగిరెడ్డి మల్లారెడ్డి హెబియస్ కార్పస్ అర్జీని కొట్టివేశారు

విచారణ కొనసాగించడానికి తిరిగి ఉత్తరువు

హైదరాబాదు, జూలై 31: ట్రిబ్యునల్లో ప్రత్యేక న్యాయమూర్తి రెడ్డుట సాగుతున్న 'మాజీ మంత్రుల కేసు' విచారణను ఆపివేయుంచవలసిందిగా ఇదివరలో తాము జారీచేసిన ఉత్తరువును రద్దుచేస్తూ హైదరాబాదు హైకోర్టు డివిజన్ బెంచివారు నేడు మళ్లీ యింకొక ఉత్తరువు చేశారు. రివిజన్ దరఖాస్తులో పేర్కొన్న అంశాలు దరిమిలాను చారిణంతా స్వచ్ఛంచేయబడినట్లు తమకు గట్టిగా తోచినందున ఈ ఉత్తరువు చేస్తున్నట్లు డివిజన్ బెంచి న్యాయమూర్తులు వెల్లడించారు.

ఆగస్టుకు కేటాయించిన ఆహారధాన్యాలు

నీకిందరాబాదు, ఆగస్టు 1: ఆగస్టు నెలకు హైదరాబాదు సంస్థానానికి కేంద్రం కేటాయించిన బియ్యపు నూకల గోధుమలూ, పెయ్యిటనూకలు బియ్యమూ కేటాయించినట్లు అధికార కర్తమానం

బియ్యం విషయమై ఉన్న కటకట తప్పితే సంస్థానంలోని ఆహారపరిస్థితి మొత్తం మీద సంతృప్తికరంగానే ఉన్నట్లు ఇప్పుడిప్పుడే కొరంగా బాదుపల్లా పర్యటనం ముగించుకొని వచ్చిన పరిశరాల కార్యదర్శి సి.ఎల్. గుప్తాగారు నేటిదినం పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ చెప్పారు.

వరంగల్లు కాంగ్రెసు కార్యకర్తల సమావేశం

వరంగల్లు, జూలై 24 యం. యస్. రాజలింగం, టి హయగ్రీవాచార్యులు గార్లు కన్వీనర్లుగా నిన్న నేటి కాంగ్రెసు కార్యకర్తల సమావేశము జరుపబడింది భండారు చంద్రమౌళీశ్వరరావుగారు అధ్యక్షత వహించారు.

గత పంచవత్సరం కాంగ్రెసు ఎన్నికల తర్వాత నుండి, ఎన్నికల కమిటీ విషయంలో అఖిలభారత కాంగ్రెసు కార్యవర్గి పూనాలలో గారింగారి సూచనల సమావేశంవరకు జరిగిన చరిత్రను హయగ్రీవాచారిగారు వివరించారు జాబాపు 200 మంది అభిమానులూ, కార్యకర్తలూ ఈ సమావేశానికి విచ్చేశారు

గత ఎన్నికలలో 8 వేల సభ్యులు గాగల కాంగ్రెసు నేడు వరంగల్లో రెండు వేలయి వా లేకపోవటానికి కారణం ఏమైనా, వ్యక్తిగత ద్వేషాలు సంస్థ స్థగితమగుటకు కారణం కాకూడదనీ, అధిక సంఖ్యలో అభిమానులూ, ప్రజలూ కాంగ్రెసులో చేరి, తమ కసంతృప్తిగలవారిని లోలగించు ప్రయత్నం చేయవచ్చునని, రాజలింగం, చంద్రమౌళీశ్వరరావుగార్లు విజ్ఞప్తిచేశారు

అత్యధిక ప్రాబల్యంగల పోటీలిస్టు పార్టీపట్ల విముఖత వల్లనో, కాంగ్రెసు పట్ల అసంతృప్తివల్లనో కరీంనగర్ జిల్లాలోని కాంగ్రెసు కార్యకర్తలు ఎన్నికలలో పోటీచేయుటకు ప్రత్యేక పక్షనిర్మాణ మొనర్చుకొన నిశ్చయించుకొన్నట్లు విశ్వసనీయంగా వార్తలు చేరినవి.

ఉత్తర ప్రదేశ మంత్రుల రాజీనామాలు

లక్నో, ఆగస్టు 3: ఉత్తర ప్రదేశ ప్రభుత్వపు అభివృద్ధి శాఖామంత్రి కేశవదేవు మాలవ్యాగారును, ముఖ్యమంత్రియొక్క పార్లమెంటరీ కార్యదర్శి జగత్ప్రసాద రౌతుగారును తమ పదవులకు రాజీనామా యిచ్చిరి ముఖ్యమంత్రి గోవిందవల్లభపంతుగారు రాజీనామాలను అంగీకరించిరి.

కృషక్ మజ్దూర్ ప్రజా పార్టీ

న్యూఢిల్లీ, ఆగస్టు 3. అఖిల భారత కృషక్ మజ్దూర్ ప్రజాపార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యులు నేడు సమావేశమై పార్టీ వ్యవస్థకు సంబంధించిన సమస్యల నుగూర్చి మూజవాణీ సమాలోచనలు జరిపారు

ఆచార్య కృపాలానీ సమావేశానికి అధ్యక్షత వహించారు డా॥ ప్రఫుల్ల చంద్రఘోష్, రఫీఅహమ్మద్ కిద్వాయ్ పాదిక్ అలీతంచర్ల్లో పాల్గొన్నారు

ఇవాళ్ల మధ్యాహ్నం ప్రకాశంగారు మద్రాసు నుండి ఢిల్లీ చేరుకుంటారు పాయంత్రం 5 గంటలకు ఈ కేంద్ర కార్యవర్గం సమావేశం ప్రారంభమౌతుంది

రంగాగారి కొత్తపార్టీ

బొంబాయి, ఆగస్టు 2 యన్ జి రంగాగారు తమ నాయకత్వమున తాము ఏర్పాటు చేయబోవుచున్న పార్టీ ముఖ్యంగా కిసాను సంఘాలు గా ఉంటుందని చెప్పారు. దేశంలో వ్యవసాయకులే నూటికి 70 వంతుగా ఉన్నారు వారికి ప్రత్యేకసంస్థ ఏదీ లేదు వ్యవసాయం అనేది వ్యవసాయదారులకు గిట్టుబాటు అయిన పరిశ్రమగా చేయడానికి యీ కొత్తపార్టీ ప్రయత్నిస్తుంది

ఢిల్లీలో ఆగస్టు 25, 26 తేదీలలో సమావేశమొకటి జరిగిన పిమ్మట యీ కొత్తపార్టీ ఏర్పడుతుంది. యీ కొత్త పార్టీవారు కంట్రోళ్లు తొలగిపోవాలనీ, భాషారాష్ట్రాలు ఏర్పడాలనీ వాదిస్తుంది. అని రంగాగారు అన్నారు

కంట్రోళ్ల విషయంలోను, భాషారాష్ట్రాల విషయంలోను కృపలానీ గారిభావాలు అనిశ్చయంగా ఉండడం వల్ల ప్రజాపార్టీలో తాము చేరలేదని రంగాగారు అన్నారు దేశంలోకి ఆహార ధాన్యాలు విరివిగా దిగుమతి అవుతూ ఉంటే, ఇంకా కంట్రోలు ఉండ వలసరంలేదు రాష్ట్ర ప్రభుత్వము తమ యిష్టానుసారంగా ఆహార ధాన్యాలను ప్రజలకు సరఫరా చేయాలి ఏరాష్ట్రంలోనైనా అధికధాన్యం మిగులు ఉంటే దానిని తక్కుగరాష్ట్రాలకు సప్లయిచేసే నిమిత్తం కేంద్రప్రభుత్వానికి యిచ్చివేయాలి. భాషారాష్ట్రాలు పేరైనంత తీర్యలో కట్టు దిట్టమైన ఏర్పాట్లతో అమలులోనికి రావాలి దేశంలో చాలామంది వ్యవసాయదారులకు రయతులూ 10 యకరాలకంటె ఎక్కువ భూమిలేదు. వ్యవసాయం అనేది వృథా ప్రయాసగా ఉండకూడదు దానినిసక్రమంచేయాలి అని రంగాగారు చెప్పారి నేడు హైదరాబాదునుంచి విమానంమీద బొంబాయికి వచ్చేసారి.

గద్వాలలో కాంగ్రెసు నాయకుల ప్రసంగాలు

గద్వాల, జూలై 28. హైదరాబాగు కాంగ్రెసు నాయకులు జమలపురం కేశవరావు, పుష్కిత్తల కేశవరావుగార్లు పండిత నరేంద్రజీ నిన్న నిక్కడకు వచ్చారు. స్థానిక న్యాయవాదులు, జాగీర్దార్లు పాలిశోసంప్రతింపులు జరిపారు. సాయంకాలం లేదుమైదానంలో హైదరాబాదు ఆంధ్ర రాష్ట్రకాంగ్రెసు మాజీ కార్యదర్శి పాగా పుల్లారెడ్డిగారి అధ్యక్షతనమ ఏర్పాటైన బహిరంగసభలో జమలపురం కేశవరావుగారు నేటి రాజకీయ సాంఘిక సమస్యలను గూర్చి ప్రసంగించి, కేవలం ప్రజలకర్తవ్యాన్ని బోధించారు. మన జాతీయప్రభుత్వపు ప్రస్తుత పరిస్థితులను గమనించి ప్రజలు తమఅవసరాలను, హక్కులనే కాక, బాధ్యతలను, విధులను కూడా గుర్తెరగాలనీ, అవసరమైతే సంఘశ్రేయస్సుకోసం స్వీయ అవసరాలను, హక్కులను కూడా త్యాగంచేయటానికి సిద్ధపడాలనీ అన్నారు స్థానిక చేనేత పారిశ్రామికులు కేశవరావుగారికి పూలమాలలు వేశారు.

తదనంతరం వినోబా భూదాన యజ్ఞసమితి సభ్యుడు పుష్కిత్తల కేశవరావుగారు కాశ్మీరుసమస్య, భూసమస్య, జాగీర్దారీల సమస్యలనుగూర్చి ప్రసంగించారు 1356 ఫసలిలో జాగీరు రైతులకు భూమిపట్టాలు వచ్చినందుకు తమహర్షాన్ని వెల్లడించారు కౌలు దార్లంతా చట్టాలను అర్థంచేసుకొనే జ్ఞానం సంపాదించుకోవాలనీ, భూములు పొందినరైతులు వాణిజ్యపంటల పానుకై పరుగులుపెట్టక ఆహారధాన్యాలనే పండించటం ముఖ్యవిధిగా ఎంచాలనీ హెచ్చరించారు వోటింగ్ హక్కు పొందిన వయోజనులంతా తమఓటును సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు స్థానిక హరిజనులు, సమస్థానాలూ, శేరీజాగీర్లు రైతులూ కేశవరావుగారికి తమసంఘాల తరపున పూలమాలలు వేశారు.

తిరుపతి

చిత్తూరు జిల్లావిద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తల సమావేశం యీ 25వ ఇక్కడ పి భద్రారెడ్డిగారి అధ్యక్షతను జరిగింది విద్యార్థి ఫెడరేషన్ ఆశయాలను, కార్యక్రమాలను జి శివయ్యగారు వివరించారు. మదనపల్లి, చిత్తూరు, చంద్రగిరి, కాళహస్తి, కేణిసంట, పుత్తూరు, తిరుత్తణి పట్టణాలలో విద్యార్థి ఫెడరే

టెండరు నోటీసు

మునిసిపల్ ఆఫీసు, గుంటూరు

మునిసిపల్ కమిషనరుగారిచే

"మునిసిపల్ ఆఫీసుకు ఫర్నిచరు సప్లయిచేయుటకు" సీలు వేసిన టెండర్లు 10-8-51 తేదీన పా॥ 4 గంటలవరకు పుచ్చుకొనబడి ఆ రోజున పే బహిరంగ క్రయం 4-30 గంటలకు అక్కడ వున్న టెండరర్ల సమక్షమున తెరువబడును.

మునిసిపల్ ఆఫీసు ట్రెజరీలో ఒక రూపాయి చెల్లించి టెండరు ఫారము పొందవచ్చును.

ఏ యితరవిషయమైనను మునిసిపల్ కమిషనరుగారి ఆఫీసునుండి అడగవచ్చును.

కావలసిన సామానులు.

(1) 4 టేబుళ్ళు అల్మైరాలు.
(2) 34 టేబుళ్ళు కుర్చీలు.
(3) 4 టేబుళ్ళ పీజు తో పాటు లోపల్సు స్టాండ్సుతో సహా
(4) 6 టేబుళ్ళ డ్రాయర్సు.

టెండరు డిపాజిట్ రు 45/-
టెండరు ఫారము ఖరీదు రు 1/-

(సం) యస్. అంకన్న,
29-7-51. కమీషనర్.

టెండరు నోటీసు

దక్షిణ రైల్వే.

గుంతకల్లులో రైల్వే శాఖ

వార ఫలహారశాలకు 1951-వ సంవత్సరమునకు పాలు సప్లయి చేయుటకు ముఖ్యముగా లోకల్ డీలర్లు మరియు పాలు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. ప్రతిరోజు సుమారు కావలసిన ప్రమాణము 55 పళ్ళ పాలు, ఇవి రిఫ్రిజిరేటింగ్ రూమునందు ఉంచినిమగా చెలిపకీ చేయవలెను.

నిర్ణీత ఫారములో టెండర్లు కాళులు చేయవలెను. టెండర్లమీద "RR/2787/GTL/ పాలు సప్లయికి టెండరు" అని సూపర్ స్క్రైబ్ చేయవలెను ఒక్కొక్క టెండరు ఫారము ఖరీదు రు 1/- పదరు సొమ్ము మద్రాసు పార్కు స్టేషనులో ఈరైల్వే పే-మాస్టరు అండ్ కాషియరుకు చెల్లించి రసీదు పొందవలెను. టెండరు ఫారములు ఒకరికి మరియొకరికి మార్చుకొనగూడదు. వాటి ఖరీదు వాపసు చేయబడదు.

పే-మాస్టరు అండ్ కాషియరుకు సొమ్ము చేరిన వెంటనే, సప్లయికి సంబంధించిన షరతులు నిబంధనలతో టెండరు ఫారము, ఇన్కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్ ఫారము, ప్రశ్నావళి, అగ్రిమెంటు ఫారము పంపబడును.

టెండరు ఫారములు 10-8-51 తేదీ మధ్యాహ్నము 3 గంటల తరువాత జారీచేయబడవు.

టెండర్లు దిగువ సంతకముదారు ఆఫీసులో 20—8—51 తేదీ మధ్యాహ్నము 3 గంటలవరకు మాత్రము తీసుకొనబడును

కే ఎల్. క్రాఫర్డు,
చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.
31-7-51. మద్రాసు

దంత వైద్యులు చెప్పుచున్నారు

1. ఉదయము, రాత్రి సమయములో రెండు నిముషములు కాల్గేట్ టూత్ పౌడరు తో దంతధావన చేయుడు.
2 అన్ని భాగములను అనగా ముందు, లోపల, నమలు ప్రక్కదంతములను యీ మూడు రోటులలోను తోమవలయును.
3 ఎప్పుడు చిగుళ్ళకు దూరముగా తోమవలెను.

తేలికగా పాచిని పోగొట్టును. దుర్గంధము లేకుండా హాయిగా మండును ఈ సులభపద్ధతివలన పాచిపోవును దంతములునిజముగా శుభ్రపడును కాల్గేట్ టూత్ పౌడరు హితవైనది. దుర్గంధము లేకుండా హాయిగానుండును.

దంత వైద్యుని సలహా ప్రకారము నేడే దీనిని వాడుడు!

పెద్ద సైజును తీసుకొన్నచో లాభదాయకము TP/9

రేడియో

ఆగస్టు 5 ఆదివారం

మద్రాసు

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) పరి 7-30 మద్రాసు (ఎ) పరి 8 అంగ్లమున వా॥

మ॥ 1 మద్రాసు (ఎ) పరి 1 30 అంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 4 కొమ్మిశెట్ల విద్వాంసు పాటలందు మాదవకర్మ మ తృప్తి యం క్రమ జానపద ఉంద్రాణ పాట తపాసంపని చిలుక పలుకుల పెంపు

సా॥ 5-30 పేరేపు అవ్వం పరకవయ్య క్లారినెట్ 6 అంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 గీతమంజరి (బి) మంటపాల వెంకటేశ్వరరావు 6-30 గ్రామసీమ కార్యక్రమం మొలుమముకలక మిక్కిలివేసి కాలక్షేపమూర్తి 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ కార్యక్రమం మొల్ల రెండవభాగం 7-30 పేరేపు అవ్వం పరకవయ్య క్లారినెట్ 7-45 శాలావనమునకు సంబంధించి కావనము క్రమంగం ఎస్ వి ఆర్ కృష్ణమూర్తి 8 దొడ్డాల శ్రీరామమూర్తి పరిచే సమ్మారావు పరయిలిక చింతకుంటి మహాదేవస్వామి మృదంగం 9 అంగ్లమున వా॥ 9-15 క్రోకస కోరిక పాటలు (బి) 9-30 ముగింపు

మ॥ డ్రా॥ సు (ఎ)

ఉ॥ 7 పొద్దుగడకు 7-30 ఉదయగానము (బి) 8 అంగ్లమున వా॥

మ॥ 1 బి ఎస్ విజయలక్ష్మి పి జి ఆర్ ఆర్కెస్ట్రాతో 1-30 అంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 పిలిం సంగీతం (బి) 2 10 నాదమంజరి (బి) 2-30 కెంపు తమిళ గీతాగానము తిరువిసుంటి 3 మద్రాయార్ బాలగోపాలకృష్ణ 4 మంజాయిమమ కొమరకము 4-15 కన్నడమున క్రమంగ పరకవము 4-30 పాశ్చాత్య సంగీతం (బి)

సా॥ 5-30 వి. ఎస్ మణి 6 అంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-15 వి ఎస్ కాలక్షి 6-45 వి పార్థసారథి 7-30 గీతమంజరి (బి) కన్నమహూర్ పారిజాతం, బాలి మహదేవయ్యర్ 7-45 (బి) పరి 9 అంగ్లమున వా॥ 9-15 కరకబూరు ఎం సుబ్రహ్మణ్యం 9-45 పాశ్చాత్య సంగీతం (బి) 10-30 ముగింపు

మ॥ డ్రా॥ సు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఉదయగానము (బి) టి ఆర్ జాలసుబ్రహ్మణ్యం తంజావూర్ అక్కజానాదయ్యర్ 7-30 కమీకమున పిల్లల కార్యక్రమం 8 (ఎ) పరి

మ॥ 1 (ఎ) పరి 1-40 పిలిం సంగీతం (బి) మంత్రమూరి కంఠన్, జి కృష్ణన్ 1-50 తెలుగున వా॥ 2 పిలి విలయవిద్వాంసుడు 2-15 అలవిదుపు నిర్వహణ వ్యాపక రావమరావు 3 (ఎ) పరి 4 కదంబం (బి) గిలసుందరికత కథంతరై ఎ కమలాదేవి, జానమ్మ. కె ఎస్ అమ్మ కె ఆర్ గజపతి వేణువు టి ఎస్ ఆర్ పదరాజమందరం వాదస్వరం

సా॥ 5-30 (ఎ) పరి 6 15 సాయంసంగీతం (బి) 6-30 గ్రామసీమ కార్యక్రమం మొల్ల జనమంతకర మిక్కిలివేసి కాలక్షేపమూర్తి 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ కార్యక్రమం మొల్ల రెండవభాగం 7-30 (ఎ) పరి 7-45 పళని ఆర్ భాగీరథి 8-15 పరూర్ ఎ సుందరం అయ్యర్ వయోలిన్ 9 (ఎ) పరి 9-45 క్రోకస కోరిక పాటలు (బి) 10-30 ముగింపు

హైద్రాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 హిందీలో వేదికార్యక్రమ సమీక్ష 7-20 ఎస్ కారతీరాయ్ పిలి 7-50 గీతమంజరి (బి) 8 అంగ్లమున వా॥ 8-15 గీతమాల 8-30 కాప్రియవంగీతం వెంకారీరాయ్ 8-50 కజల ఎ కె పెల్వరాజ్ 9-15 బాలవినోదం మక్కలూర బృందగానము విశ్వావసుల మందకాపతి పాలిక కవన కె పీతారామయ్య పక్క పాహాపాట కథానిక జాంగోప్రి

మ॥ 12-30 మధ్యాహ్న (బి) 1 హిందీలో పిల్లల కార్యక్రమం 1-30 అంగ్లమున వా॥ 1-40 పిలిం గీతాలు (బి) 1 50 తెలుగున వా॥

సా॥ 5-30 మహారాష్ట్రమున కార్యక్రమం 6 అంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు 6-20 కాప్రియవంగీతం వెంగారీరాయ్ 6 35 అనకావత్రమిలా క్రోకస ఉత్తరాలు జవాబులు 6-45 గ్రామసీమ మాటామంతి రచన కె ఎస్ వరదాచారి 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ గ్రామవమాజం వ్యాపారి ప్రవంగం గీతవళి గోపి గానము విశేషాల మార్కెట్ ధరలు వాతావరణము 8-15 సంగీత కాలమ జాగరక భావములు ప్రవంగం పి వి సుబ్రహ్మణ్యశాస్త్రి 8-30 గీతధరణ ఎ కె పెల్వరాజ్ 8 40 అయార్తుమ్రీ వెంగారీరాయ్ 9 అంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 కాప్రియ సంగీతం 10 15 ముగింపు

క్రీడారంగం

ప్రెసిడెన్సీ ఫుట్ బాల్ టూర్నమెంటు

మద్రాసు, ఆగస్టు 8: ప్రెసిడెన్సీ ఫుట్ బాల్ టూర్నమెంటునందునిన్న సాయంకాలం మధురభల్లా ఫుట్ బాల్ సంఘంజట్టు, హైద్రాబాద్ సిటిపోలీసుక్లబ్బు జట్టును 2 గోలులతో ఓడించారు హైద్రాబాద్ జట్టు ఒక్క గోలుకూడ చేయలేకపోయింది రెండు పక్షములు ఆటలో మంచి నైపుణ్యం ప్రదర్శించినాయిగాని, హైద్రాబాద్ ఫార్వర్డ్సు కొన్ని కొన్ని తప్పులు చేయుటచే హైద్రాబాద్ జట్టు గోలు చేయలేకపోయింది ఈ జట్టులో లెఫ్టు బాల్ గా ఆడిన ప్రువాల్, సెంటర్ హాఫ్ గా ఆడిన జమాల్ విశేషమైన ప్రతిభ ప్రదర్శించారు. నేడు బి అండ్ సి మిల్సు అథిలెటిక్ అసోసియేషన్ జట్టునకు, మివర్యా క్లబ్బునకు ఆట జరుగుతుంది.

వై. ఎం ఐ ఎ టేబుల్ టెన్నిస్

మద్రాసు, ఆగస్టు 8. వై ఎం ఐ ఎ. టేబుల్ టెన్నిస్ టూర్నమెంటునందు నిన్న సాయంకాలం జరిగిన ఆటల ఫలితా లిట్లున్నాయి పురుషులు సింగిల్సు సెమీఫైనల్సు - ఎస్ సి. రాఘవన్, సి. ఎస్. ఆర్ ఆంజనేయులును, ఎం ఎస్ రామన్, హరిహర శాస్త్రిని ఓడించారు డబుల్సు :- పి కె పార్థసారథి టి జి. తిరుమలస్వాములు ఎస్ సి రాఘవన్, వి ఎస్ మురుగేశములను, వి శివరామన్, ఎం ఎస్. రామన్‌లు సి ఎస్ రాజన్, పి శ్రీనివాసన్‌లను ఓడించారు సెమీఫైనల్సు - వి శివరామన్, ఎస్. ఎస్ రామన్‌లు రాధాకృష్ణ, భుజంగరావులను ఓడించారు సింగిల్సు మెడలిస్టు డబుల్సు :- ఎల్ సి. రైట్, సెనిల్ స్నియర్సులు కె జి పళని, కె. ఎస్ విశ్వనాథన్‌లను ఓడించారు.

వివిధ పక్షాల ఎన్నిక చిహ్నాలు

ఎలక్షన్ కమీషనర్ నిర్ణయం

ఢిల్లీ, ఆగస్టు 2: రాబోవుఎన్నికల సందర్భంలో వివిధ రాజకీయ పక్షాలు పోట్లపోటీలను పోటర్లు సులభముగా గుర్తించుటకై ఆయాపార్టీల పేపేల మీద యీ క్రిందికిగా కొన్ని బొమ్మలను చిహ్నాముద్రికలుగా అంటించుటకు ఎలక్షన్ కమీషనరు నిర్ణయించారు

(1) అ. భా ఫార్వర్డు బ్లాకు (మార్క్సిస్టు వర్గం)—నిలువ బడిన సింహం.

(2) అ భా ఫార్వర్డు బ్లాకు (రాయికరు వర్గం)—మునిసి చెయ్యి.

(3) కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ—గుడిసె.

(4) అ. భా. హిందూమహాసభ—కొడుగల సుద్రము.

(5) అ. భా. రామరాజ్య పరిషత్తు—ఉదయించుచున్న సూర్యుడు

(6) అ భా. షెడ్యూల్డు తరగతుల ఫెడరేషను—ఏనుగు.

కాంగ్రెసుపార్టీ ముద్రిక యేనున్ను సోషలిస్టుపార్టీ ముద్రికయేనున్ను ఇంకా నిర్ణయింప బడలేదు జాగలిగాని, త్రిపర్ణ కళాకంగాని తమ చిహ్నాముద్రికగా ఉండవలెనని కాంగ్రెసు పార్టీ కోరింది. అందుకు సోషలిస్టు పార్టీవారు ఆక్షేపించారు కమ్యూనిస్టు పార్టీవారు "కుడి తిరిగిన కొడవలి" బొమ్మగాని, కుడి తిరిగిన కొడవలి మధ్య ధాన్యపు కంకులుగల బొమ్మగాని తమ చిహ్నాలుగా ఉండవలెనని తమకోరికను తెలియజేశారు. కేంద్ర పార్లమెంటు ఎన్నికలకుగాను, రాష్ట్రఅసెంబ్లీఎన్నికలకుగాని యీ ముద్రికలు వర్తించును షెడ్యూల్డు తరగతుల వారిపేట్లు పేపేల మీదమాత్రం యీ గుర్తులుండును కాని ఆ చిహ్నాముద్రికచుట్టూ ఒకరంగు వలయం ఉంటుంది ఏ రాష్ట్రంలోనైనా ఒక పార్టీ తమతిమ అభ్యర్థులను నిలుపకపోయినట్లయితే, ఆ రాష్ట్రంలో స్థానిక మైన మరొక పార్టీ ఆ ముద్రికను ఉపయోగించ వచ్చు"

శ్రీ వోటర్లు బాలామంది పేర్లు నమోదు చేసికోలేదు

3 లక్షలమంది స్త్రీలు తమ పేర్లు నమోదు చేయుటకు తెలియకపోవడం అందువల్ల ఎన్నికల జాబితాలో, వారి పేర్లను కొట్టివేయ వలసివచ్చింది. అని ఎలెక్షను కమీషనరైన సుకుమారసేనుగారు నేడు తెలియజేసిరి తమ పేర్లను నెప్పకూడదనేపిచ్చివమ్మకంచేత వారు చెప్పలేదు. ఫలానావారి భార్యనని గాని, ఫలానావారి కుమార్తెనని గాని మాత్రం వ్రాయించుకున్నారు. బీహారు ఉత్తర ప్రదేశ్ మధ్యభారత, రాజస్థాన్ వింధ్యప్రదేశ్ అనుర్ రాష్ట్రాలలోని మొత్తం స్త్రీ వోటర్లలో పదియవ వంతు మంది జాబితాలలో లేకుండా పైకారణంచేత తొలగింప బడిరి

[ఢిల్లీవర్తల వివరం—2-వ పేజీలో]

ఎన్నికల్లో కాంగ్రెసు అభ్యర్థిగా దేశముఖ్ పోటీ

బొంబాయి, ఆగస్టు 1: కేంద్రప్రభుత్వ ఆర్థికమంత్రి చింతామణి దేశముఖ్ గారు, కాంగ్రెసు అభ్యర్థిగా కోలాబా నియోజక వర్గంనుంచి పార్లమెంటు ఎన్నికలలో పోటీ చేయుటకు అంగీకరించారని, బొంబాయి రాష్ట్ర కాంగ్రెసుఅధ్యక్షుడుపాటిల్ గారు యిటీవల మాతుంగాలో దక్షిణాత్యుల సభలో ప్రసంగిస్తూ చెల్లడించారు

ఆంధ్రమహాసభ కార్యవర్గ సమావేశము

మద్రాసు, ఆగస్టు 2. ఆంధ్రమహాసభ ప్రధాన కార్యదర్శి జి వి. పున్నయ్యశాస్త్రిగారి లిఖిత ప్రకటిస్తున్నారు.

ఆంధ్ర మహాసభా కార్యవర్గ సమావేశము ఈ నెల 5 వ తేదీ సాయంత్రం 8 గంటలకు మద్రాసులో "ఇండియన్ రిపబ్లిక్" పత్రికా కార్యాలయములో జరుగుతుంది

భాషారాష్ట్ర నిర్మాణముపై యిటీవల బెంగుళూరులో వివిధభాషారాష్ట్ర ప్రతినిధుల సమావేశములో గావింపబడినభాషాధారక రాష్ట్రనిర్మాణమును గురించిన సూత్రములు పరిశీలించి ఆమోదించుట; సర్వతోముఖ ఆంధ్రాభ్యుదయమునకు, సంబంధించిన ప్రణాళిక తయారు చేయుటకు, ఒక ప్లానింగు కమిటిని యేర్పాటు చేయుట, భాషాధారక రాష్ట్రాలు బాంధించే, ప్రాంతాలలో సంచారంచేసి, ఆయా ప్రాంతాల వారి సహాయసంపత్తి పొందుటకు గాను ఒక పోహార్ద సంఘము నేర్పాటు చేయుట మొదలగు విషయాలు ఈసమావేశములో చర్చించబడును, ప్రభావంతరము ఆంధ్రమహాసభాధ్యక్షులు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమ రావుగారు, భాషాధారక రాష్ట్రోనిర్మాణము గురించి, పత్రికా విలేఖరుల సభలో ప్రసంగిస్తారు

కావలెను

ఈ క్రింది స్థలములలో మా ఆంధ్ర దైనిక, సచిత్రవార, భారతి మాసపత్రికలను వారి స్వంతిభాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను

పోలాపూర్ (Bombay Province	
సత్తిపేడు	(చెంగల్పట్టు జిల్లా)
కుప్పం	(చిత్తూరుజిల్లా)
కాయుడుపేట	(నెల్లూరుజిల్లా)

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

నెహ్రూ ఆహ్వానం: లియాఖత్ నిరాకరణ

(1-వ పేజీ తరువాయి)

ఈ తీర్థాలకు ఇండియా అంగీకరించిందన్నా, పాకిస్తాన్ అంగీకరించిందన్నా, అంతకు పూర్వం జరిగిన విషయాలన్నీ కరతలా మలకంగా ఎరిగివుండే ఉభయులూ ఆపనిచేశారు తత్పూర్వం జరిగిన విషయాలను, ఈ ఒడంబడికను యిప్పుడు అనులు జరపకపోవడానికి హేతువులుగా ఇండియా ఎత్తిచూపటంలో అర్థంలేదు, న్యాయం అంతకంటే లేదు. కాశ్మీర్ నుంచి తన సైన్యాలను ఉపసంహరించడానికి పాకిస్తాన్ యెప్పుడూ సిద్ధంగా నే వుంది కాని ఇండియా తన సైన్యాలను తాను ఉపసంహరించడానికి నిరాకరించడంవల్లనే ఈ ఒడంబడికను అమలుజరపడానికి వీలు లేకుండా పోతున్నది ఇదే యీ కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి ప్రధానమైన అవరోధం ఈ సమస్యను పరిష్కరించడానికి బిక్యరాజ్య సమితి ఇంతవరకు ఎన్నిసార్లు ప్రయత్నించిందో లెక్కలేదు నిష్పక్షపాతులైన రాజీయ వేత్తలూ కామన్వెల్తు ప్రధానులు ఎందరెందరో ఎన్నో సూచనలు చేశారు; కాని ఇండియా ఈ అన్నిటిని కాదనేసిని కాదనూ వచ్చింది ఒడంబడికకు ఏవేవో స్వకపోలకల్పితాలైన వ్యాఖ్యానాలు చెప్తూ, ఒడంబడిక అమలుజరగకుండా ఆ వ్యాఖ్యానాలు లను బానికి అడ్డుపెయ్యడానికి ఇండియా ప్రయత్నిస్తున్నది తీర్థాలకు అర్థంచెప్పటంలో ఎక్కడైనా అభిప్రాయ భేదాలుకలిస్తే వాటిని భిన్నరాయమండలి నిర్ణయానికి పదలి పెయ్యాలి; ఈ విషయమై అంగీకారం కుదరనంతకాలం పుర్రోగమనం సాధ్యము కాదు" తత్పూర్వ తనపంత సూత్రి శాంతిప్రణాళిక ప్రస్తావన తెచ్చి లియాఖత్ ఆలీఖాన్ ఇలావ్రాశాడు. ఏ సమస్యను పరిష్కరించుకో దానికైనా పరే సైనికబలాన్ని వినియోగించమంటూ ఉభయ పక్షాలూ ప్రకటించాలి.

అంతేకాదు, పరస్పర సంప్రతింపుల ద్వారాను కుదుర్చుకోలేనటువంటి సమస్యలను పరిష్కర్తృత్వానికి లేదా న్యాయస్థానాల తీర్పుకు వదలివేయగలమని ఒప్పందం చేసుకోవాలి," కాలువ నీటి పంపకం తగాదాను అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పుకు నివేదించడానికి ఇండియా నిరాకరించిందని కూడా ఈ సందర్భంలో ఆయన నెపపెట్టాడు. పాకిస్తాన్ భూభాగాన్ని ఆక్రమించుకోవాలంటూ ఇండియాలో అనేకమంది వ్యక్తులూ సంస్థలూ చేస్తున్న ప్రచారాన్ని అరికట్టడానికి కూడా ఇండియా నిరాకరించిందనిన్నీ, ఆయన ఆరోపించాడు, కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగం అన్న మీవాదంతో మీరు మూలానికి మోసం తెస్తున్నారు. అసలు తేలవలసిన ప్రశ్నే అది అనవసరంగా, ఒక్క మాటతో మీరు యీ సమస్యనే కొట్టిపారేస్తున్నారు. కాశ్మీర్ ఇండియాలో చేరాలా, పాకిస్తాన్‌లో చేరాలా అన్న విషయాన్ని బిక్యరాజ్య సమితి అధ్వర్యాన జనవాక్య నిర్ధారణ ద్వారా తేల్చాలని కాశ్మీర్ కమీషన్ తీర్మానాలలో ఉభయులూ ఒప్పందం చేసుకొని వున్నాము. యీ తీర్మానాలనుబట్టి చూస్తేనే కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగంకాదని ఋజువు అవుతున్నది. నేను ప్రతిపాదించిన శాంతి ప్రణాళికలో ఈ సమస్య లన్నిటికీ సూత్రప్రాయంగా పరిష్కారాలు ఇమిడి వున్నాయి. సంగ్రహంగా చెప్పాలంటే, నా ప్రతిపాదనలు ఇవి. ఉభయ దేశాలు తమ తమ సైన్యాలను పూర్వపు స్థావరాలకు ఉపసంహరించాలి.

కాశ్మీర్ సమస్యను తదితర సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలి. ఉభయ పక్షాలు ఒకరి దేశంలో ఒకరిమీద ప్రతికూల ప్రచారం జరగకుండా కట్టుదిట్టాలు చెయ్యాలి ఉభయపక్షాలు ఒకరిమీద ఒకరు ఎట్టిపరిస్థితులలో సైనాసరే దండయాత్రకుదిగమని ప్రకటించాలి కాని దురదృష్టవశాత్తు నేనుచేసిన యీ ప్రతిపాదన లన్నిటికీ ముఖ్యంగా సైనికోప సంహరణ గురించిన ప్రతిపాదనకు మీరు ఏవేవో అసంగతమైన కురకులు విధించి వాటినిఅన్నిటినీ తిరస్కరించారు.

శాంతి ప్రణాళికలోని ఏ అంశం గురించిఅయినా మాలో ముఖాముఖి చర్చించటం అవసరమని మీకు ఒక వేళ తోచినట్లయితే, మిమ్మల్ని కాశ్మీర్ ఒకసారి రావలసిందిగా హృదయపూర్వకంగా మళ్ళీ ఆహ్వానిస్తున్నాను"

లియాకితాలీ 'ముష్టి' ప్రదర్శన

కరాచీ, ఆగస్టు 8 "సివిల్ మిలిటరీ గెజెట్టు" ఈవేళ ప్రకటించిన వార్తనుబట్టి, పాకిస్తాన్ ప్రధాని లియాకతాలీఖాన్ ఇండియా మీద నిన్న మళ్ళీ ఒక బహిరంగ సమావేశంలో పిడికిలి బిగించాడు. ఆ పత్రిక ఈవేళ ప్రాద్దున ఈ క్రింది విధంగా ఒకవార్త ప్రకటించింది

ప్రభుత్వ ముద్రణాలయానికి ప్రారంభోత్సవంచేస్తూ, లియాకత్ నిన్న బహిరంగ సమావేశంలో ద్వితీయ పర్యాయంగా మళ్ళీ పిడికిలి ప్రదర్శించాడు పిడికిలి బిగిస్తూ లియాకత్ ఇలా గర్జించాడు :- పాకిస్తాన్ త్వరలోనే బహిరంగంగాను, అధ్యాత్మికంగాను బలీయం అవుతుంది పాకిస్తాన్ ప్రతిష్ఠా పథకం కన్న కలలు సఫలం అయే రోజు దగ్గరకు వచ్చింది ఈ మాటలకు జవం విపరీతంగా హర్షధ్వానాలు చేశారు" అని ఆపత్రిక ప్రకటించింది

ప్రభుత్వ పరిశ్రమలు

(1-వ పేజీ తరువాయి)

ఎక్కువగానూడా వున్నాయని ఆయన అన్నారు అదీకాక, ప్రభుత్వ పరిశ్రమలను, స్వంత పరిశ్రమలను పోల్చేటప్పుడు, మొదటి పరిశ్రమల్లో భాగా జడవని వాటిని, రెండోరకం పరిశ్రమల్లో బాగా పడుతున్నవాటిని తీసుకొని, యీ పాయోప్య చింతనం జరుగుతున్నదన్నారు.

ఇక పోతే ప్రభుత్వ పరిశ్రమలలో పని జరగడంలో కనిపించే ఆలస్యం, ఆటంకం, స్వంత పరిశ్రమలలో కన్నిచోట్ల జరపడం నిజమేనని అంగీకరిస్తూ, ప్రభుత్వం తన లోటుపాట్లను తొలగించకపోతే పరిశ్రమలను తన పరంగా నిర్మించడం ఏమిటి, జడిపించడం ఏమి కష్టం కాగలదని శ్రీ గోర్వాలా అన్నారు అదీకాక ప్రభుత్వ పరిశ్రమలు ప్రజలవి మనవి మనకర్మలకు, పార్లమెంటు మనకర్మలకు ప్రభుత్వం మనకర్మలకు గురి అవుతూ తమపాపుస్థాన్నిని ప్రదర్శించు కోవలసిన పరిస్థితి గూడ ఒకటి వుండటం ఆయనతనసందర్భంలో పేర్కొన్నారు

ప్రభుత్వ పరిశ్రమలో రతుపరిశ్రమలు మొదలైనవాటికి స్వయంయాజమాన్యాధికారాన్ని ఇవ్వడం సబబు కాదుగాబట్టి, అట్టివాటిని నడిపి తక్కిన ప్రజోపయోగార్థమైన పరిశ్రమలకు ఎంత స్వయం యాజమాన్యాధికారాన్ని ఇస్తే అంతమంచిదని ఆయన సూచించారు అయితే, ఈఅధికారాలకానికి ప్రభుత్వం, పార్లమెంటు వాడ్రులుగా వుండవచ్చును. ఆ అధికారాన్ని, ఈబాధ్యతలను జరిపేసే పడపడం అవసరం. అయితే పార్లమెంటు కంట్రోలు అన్నది అపరిశ్రమ పనిని గూర్చి చర్చించడం, ఖాతాలను తనిఖీచేయడం, వార్షిక నివేదికలను పరిశీలించడం, పరకు పుంచేపాలు. అట్లాగే ప్రభుత్వం కంట్రోలు గూడా పరిమితం అయివుండటం అవసరం. యాజమాన్య సంఘసభ్యులను, అధ్యక్షుణ్ణి ఎంచుకోవడంలో ఆ యా మంత్రులు తగినవారిని ఎంచుకోవడం అతిముఖ్యం. అని శ్రీగోర్వాలా సూచించారు

యాజమాన్య సంఘాలను ఏర్పాటు చేయడంలోను, ఇతర ఉద్యోగులను నియమించడంలోనూ ప్రభుత్వం పాటించవలసిన సూత్రాలను కొన్నింటిని శ్రీగోర్వాలాతను నివేదికలో పేర్కొన్నారు (1) మంత్రులు, పార్లమెంటు సభ్యులు ఈ సంఘాలలో డైరెక్టర్లుగా వుండగూడదు. (2) పరిశ్రమ సమర్థతతో నిర్వహింపబడాలి అన్న లక్ష్యాన్ని దృష్టిలో వుంచుకొని, అందుకు సమర్థులైన వారినే ఈ సంఘాలలో నియమిస్తూ వుండాలి (3) ఇకఉద్యోగుల నియామకం విషయంలో పరిశ్రమయొక్క అవసరాలను దృష్టిలోవుంచుకొని మరీ నియమించాలి. కొంత పదవులు, వ్యాపారం, ఆర్థిక విషయాలయందు అనుభవజ్ఞత వున్నవారుగా చూడాలి. (4) ఉత్పత్తి, అమ్మకం మొదలైన వ్యవహారాలలో వారికి దేశంలోను, విదేశాలలోనుగూడా శిక్షణ ఇప్పించాలి. (5) పిరిని కాంట్రాక్టు పద్ధతి మీద తీసుకోవడం మంచిది

ఇక ఈ పరిశ్రమల జయప్రదంగా నిర్వహింపబడాలి అంటే, అందుకు ఉపలక్షితాలైన మరికొన్ని విషయాలను గూడా శ్రీ గోర్వాలా ఇందులో పేర్కొన్నారు. దుబారాను పరిహరించడం, నాణ్యాన్ని పెంచడం ముఖ్యంగా ఇందుకు అవసరమని, ఖాతాలను సరిగ్గా వ్రాస్తూ వుండటం, వినిమయదార్ల సంఘాలు, ధరలను పరిశీలించేందుకు వేరే సంఘాలు ఏర్పాటు చేయడం గూడా అవసరమని ఆయన సూచించారు. అదీకాక ఈ పరిశ్రమలు విస్తరించాని, లాభం అక్కరలేని పద్ధతిమీద నడిపటం ముఖ్యం. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాలన్న దృష్టితో ఈ పరిశ్రమలలో తయారయ్యే వస్తువుల ధరలను పెంచేందుకు వీలులేదు అట్లా ఒక రకంగా ప్రజలమీద పన్ను విధించడమే అవుతుంది అని ఆయన అన్నారు.

మదరాసులో వర్షం

మద్రాసు, ఆగస్టు 8 నిన్న రాత్రి రెడ్‌హిల్స్ ప్రాంతంలో 87 సెంట్ల వర్షంకురిసింది రిజర్వాయర్‌లో అదనంగా చేరిన నీటి మొత్తం పట్టణంలో ఒక్క రోజు వాడకానికి సరిపోతుంది నిన్న నేడు కూడా రిజర్వాయర్‌లో నీటి మట్టం 82 21 అడుగులు వున్నది.

ఓటర్ల జాబితాలు

మద్రాసు, ఆగస్టు 8 మద్రాసు అసెంబ్లీ సభ్యత్వానికి ఒక్కొక్క నియోజక వర్గానికి సగటున 72 వేల ఓటర్లు ఉన్నారు అసెంబ్లీ ఓటర్ల జాబితా ప్రాంతీయ భాషల్లో మాత్రమే ప్రచురించ బడుతోంది ఒక్కొక్క నియోజకవర్గ ఓటర్ల జాబితా వెలరు 12-4-0 నుంచి 16-1-0 వరకు ఉంటుంది. తెలుగు జాబితా వెల సాధారణంగా రు 15-6-0 ఉంటుంది ఢిల్లీసభ సభ్యత్వ నియోజక వర్గం మామూలు నియోజక వర్గానికి అయిదు రెట్లు ఉంటుంది. మద్రాసులో తెలుగు తమిళభాషల్లో ఉంటే జాబితాకు 100 కి 50 శాతంలుధర అధికంగా ఉంటుంది. జాబితాల్లో వేజీ 1 కి కానీ ధర పగటున పడింది రెండు భాషల్లో జాబితాఉన్న మద్రాసులోను, కోస్గోడు తాలూకాలోను వేజీ 0-1-6 చొప్పున ఉంటుంది సెప్టెంబరులో జాబితాలు సిద్ధం అవుతాయి.

రాష్ట్ర వైద్యకళాశాలలు

విద్యార్థుల సెలెక్షన్, పూర్తి అయింది

మదరాసు, ఆగస్టు 2 రాష్ట్రంలోని వైద్యకళాశాలల్లో చేర్చుకు నే విద్యార్థుల జాబితాను ఇవ్వాళ ప్రకటించారు మదరాసు మెడికల్ కాలేజీలో 125, స్టాన్లీ కాలేజీలో 100, ఆంధ్రా మెడికల్ కాలేజీలో 55, గుంటూరు మెడికల్ కాలేజీలో 50 మందిని మొత్తం 330మందిని ఎంచారు చేర్చుకోబడినవారు ఆగస్టు 10 లోగా వచ్చి చేరవలసివుంది

వైద్యకళాశాలల ప్రవేశం కోరుతూ ఈ సంవత్సరం 1846 గురు దరఖాస్తు పెట్టుకున్నారు అందులో 888 గురిని ఇంటర్వ్యూకు పిలిచారు కిలక్షణ బోర్డు 804 గురిని ఎంచారు ప్రభుత్వం జారీ చేసిన జీవోనుండి 15 గురిని ఎంచారు శరణార్థుల దరఖాస్తులు 21 నుండి 4 గురికి ప్రవేశమివ్వబడింది మిగతగతి రాష్ట్రములు పార్టుగుండి 4గురిని, విదేశాలలో వుంటూవున్న భారతీయులు 8 గురిని చేర్చుకున్నారు

ఇందులో షెడ్యూలు తరగతులు, షెడ్యూలు జాతులకు చెందిన జాబితా 19 నుండి పున్నట్లు తెలుస్తుంది. దీనికి నిర్ణయించిన స్థానములకు 15% దరఖాస్తులు తక్కువగా వచ్చినట్లు తెలుస్తోంది విసుకబడిన తరగతుల నుండి 76 మందిని తీసుకున్నారు. వెనుకబడిన జాతి నుండ